RNI NO .TGTEL/25/A4366




వరంగల్‌లో స్మార్ట్ సిటీ,ఎస్సీ గృహాలు,ప్రజాభాగస్వామ్య పై పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు    జాతీయ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో పని చేయుటకు నియోజకవర్గాలవారీగా విలేకరులు కావలెను వాట్సాప్ నెం:

9959812941-9949356387


PUBLISHED: TELANGANA    సంపుటి : 01    సంచిక :14    శుక్రవారం 19 డిసెంబర్ 2025    ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్    పేజీలు: 08    వెల :05/-

## దేశవ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధం..

### జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్విభజన ప్రక్రియ వేగవంతం




దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనాభా లెక్కల కోసమే జీహెచ్‌ఎంసీ వార్డుల పునర్విభజన ప్రక్రియను వేగవంతం చేసింది. మంగళవారం నిర్వహించిన జీహెచ్‌ఎంసీ స్పెషల్ జనరల్ బాడీ మీటింగ్‌లో కమిషనర్ కర?న్ ఇదే విషయాన్ని వెల్లడించారు. దేశంలోని అన్ని లోకల్ బాడీల వివరాలు డిసెంబర్ 31లోగా ఇవ్వాలని ఇటీవల కేంద్రం ఆదేశించింది. ఎన్ని వార్డులు ఉన్నాయి, జనాభా ఎంత ఉంది, వార్డులు ఎన్ని ఉన్నాయన్న వివరాలు కోరింది. ఇందుకు గాను ఈ నెల 31 వరకు డెడ్‌లైన్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ ప్రక్రియను జీహెచ్‌ఎంసీ అధికారులు చట్ట ప్రకారం వేగవంతం చేశారు. ఇప్పటికే వారం రోజులపాటు అభ్యంతరాలు స్వీకరించిన జీహెచ్‌ఎంసీ కోర్టు ఆదేశాలతో మరో రెండు రోజులపాటు స్వీకరించాలని నిర్ణయించింది.

వారంలో ఫైనల్ నోటిఫికేషన్

జీహెచ్‌ఎంసీలో 27 యూఎల్బీల విలీనం, 300 వార్డుల పునర్విభజనకు సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్ జారీచేయడం, అభ్యంతరాల స్వీకరణ.. వాటి పరిశీలన, పరిష్కారం అనంతరం ప్రభుత్వానికి రిపోర్టు పంపించనున్నారు. జీహెచ్ ఎంసీ రిపోర్టును పరిశీలించి ప్రభుత్వం ఫైనల్ నోటిఫికేషన్ జారీచేసే అవకాశాలు ఉన్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 5,905 అభ్యంతరాలు వచ్చాయి. సర్కిల్, జోనల్, హెడ్ ఆఫీసు స్థాయిలో వచ్చిన అభ్యంతరాలను వేర్వేరుగానే రికార్డు చేస్తున్నారు. దీంతోపాటు అంశాలవారీగా ఫైల్ చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఇదివరకు వచ్చిన వాటిలో ఎక్కువగా వార్డుల పేర్లు మారాయని, వార్డు పేరుతో ఉన్న ప్రాంతాలు ఆ డివిజన్‌లో కాకుండా పక్క డివిజన్‌లోకి వచ్చాయని అభ్యంతరాలు వచ్చాయి. దీంతో పాటు వార్డుల బౌండరీలు సరిగ్గాలేవని, బౌండరీల హద్దులు ఎక్కడ ఉన్నాయో తెలియడం లేదని వచ్చాయి. ఇక ఇదివరకు ఉన్న వార్డులను రెండు, మూడు, నాలుగు ముక్కలుగా విభజించారని అభ్యంతరాలు వచ్చాయి.

## ప్రతి వీధిలో కడియం దిష్టిబొమ్మను వేళాడదీస్తా..

### మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య హాట్ కామెంట్స్




అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన నోటీసులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి చరిత్ర హీనుడిలా వివరణ ఇచ్చారని బీఆర్ఎస్ నేత, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య ఫైర్ అయ్యారు. వరంగల్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మొన్నటి వరకు కాంగ్రెస్‌లో ఉన్నా అని.. ఇప్పుడేమో బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానని ఎలా చెబుతారని ప్రశ్నించారు. అభివ ృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లానంటూ కడియం డైలాగులు కొట్టలేదా అని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ పార్టీకి చేసిన కీడుకు మందు ఆయన క్షమాపణ చెప్పి తీరాల్సిందేనని అన్నారు. ఏ మాత్రం నైతిక విలువలు ఉన్నా కడియం వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు.

## కేరళ సీఎం పినరయి విజయన్‌కు హైకోర్టులో ఊరట.. ఈడీ షోకాజు నోటీసులపై స్టే




## ఆధారాలు ఉన్నా పార్టీ మారలేదనడం ఘోరం.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫైర్




## అధికారంలోకి రాగానే అవన్నీ రద్దు చేస్తాం-వైఎస్ జగన్




## ఉలిక్కిపడ్డ భాగ్యనగరం..

### నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపులు





## ఏపీలో విజృంభిస్తున్న స్క్రబ్ టైఫస్.. 15 మందికి పైగా మృతి




## రేవంత్‌రెడ్డి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారు




## హిజాబ్ వివాదం.. బీహార్ సీఎం నితీష్ కుమార్‌పై మండిపడ్డ జావేద్ అక్తర్






## సర్పంచ్ ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు, మద్యం

## రాష్ట్రంలో రూ.11వేల కోట్లు దాటిన ఖర్చు!

- గెలుపే లక్ష్యంగా విచ్చలవిడి ఖర్చు
- ఒక్కో గ్రామంలో రూ.కోటి వ్యయం
- రూ.11 వేల కోట్లను దాటిన ఎన్నికల ఖర్చు
- గెలిచినవారికి రూ.60 లక్షలు.. ఓడినవారికి రూ.40 లక్షలు
- డబ్బు, మద్యం పంపిణీకి కొత్త రికార్డు
- భూములు, బంగారం అమ్ముకున్న అభ్యర్థులు
- ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.ఐదువేలు వరకు పంపిణీ
- చికెన్, చీరలు, లిక్కర్‌తో ఓటర్ల ప్రలోభాలు

రాష్ట్రంలోని గ్రామాలకు కలుపుకుని సర్పంచ్ ఎన్నికల కోసం అభ్యర్థులు చేసిన ఖర్చు రూ.11వేల కోట్లు దాటి ఉంటుందని చర్చ జరుగుతున్నది. గెలవాలనే లక్ష్యంతో మెజార్టీ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు పోటాపోటీగా ఖర్చుచేశారు. గెలిచిన అభ్యర్థి రూ.50లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు ఖర్చు చేయగా, ఓడిన అభ్యర్థి సుమారు రూ.40 లక్షల వరకు ఖర్చు చేశారు. బరిలో ఉన్న మిగతా అభ్యర్థుల వ్యయం సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుంది. అదనంగా వార్డు సభ్యులు తమ శక్తి మేర ఖర్చుచేశారు. దీనితో సగటున ఒక్కో గ్రామంలో సర్పంచ్ ఎన్నికల పేరుతో రూ.కోటి మేర ఖర్చుచేశారు.

మిగతా 2 లో

## ప్రత్యేక అధికారి అంటూ మోసం చేశాడు

### సోమన్ గుర్తిలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి




ఎన్నికల ప్రత్యేక అధికారి నంటూ వచ్చి ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు వరకు ఉండి అవకతవకలకు పాల్పడినట్లు సోమన్ గుర్తి గ్రామస్తులు కొందరు ఎన్నికలను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. పూడూరు మండలం సోమన్ గుర్తి గ్రామస్తులు కొందరు గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

## భారత్-ఒమన్ మధ్య వాణిజ్య ఒప్పందం.. ఇదొక మైలురాయి అన్న మోడీ




ప్రధాని మోడీ ఒమన్‌లో పర్యటిస్తున్నారు. మస్కట్‌లో భారత్-ఒమన్ వ్యాపార సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగించారు. "మన సంబంధం విశ్వాసం అనే పునాదిపై నిర్మించబడింది. స్నేహం అనే బలంపై ముందుకు సాగింది. కాలక్రమేణా అది మరింత బలపడింది. నేడు మన దౌత్య సంబంధాలు ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తయ్యాయి.

## కష్టకాలం ముగిసింది అతిపెద్ద తుఫాను నుంచి బయటపడ్డాం -ఇండిగో సీఈవో




ఇండిగో లో తలెత్తిన సంక్షోభం పై ఆ సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ స్పందించారు. ఈ మేరకు ఉద్యోగులకు ఓ వీడియో సందేశాన్ని పంపారు. కష్టకాలం ముగిసిందని తెలిపారు. సంక్షోభం సమయంలో తమకు అండగా నిలిచిన సిబ్బందికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అంతేకాదు.. ఎయిర్‌లైన్ రోజువారీ సర్వీసులు పునరుద్ధరించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రోజుకు దాదాపు 2,200 విమానాలను నడుపుతున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమిష్టి కృషి, క్రమశిక్షణకు ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు.

'కష్టకాలం ముగిసింది. అతిపెద్ద సవాలును అధిగమించాం. ఇండిగో ఉద్యోగులు, మేము ఒకరికొకరం మద్దతుగా నిలిచి ఈ తుఫాన్‌ను ఎదుర్కొన్నాం. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఓసీసీ, కస్టమర్ సర్వీస్ ఇలా మాకు మద్దతు ఇచ్చిన అన్ని విభాగాల ఉద్యోగులకు ధన్యవాదాలు' అని తెలిపారు. అంతేకాదు.. పలు కారణాలు ఒక్కసారిగా ముంచుకురావడంతో ఈ సమస్య తీవ్ర రూపం దాల్చినట్లు చెప్పారు. డిసెంబర్ 9నాటికి పరిస్థితులు చక్కబడతాయని ఉద్యోగులకు తెలియజేసినట్లు చెప్పారు.

## మరోసారి డీఎంకే ప్రభుత్వంపై విరుచుకుపడ్డ విజయ్




2027 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) వ్యవస్థాపకుడు, నటుడు విజయ్ అధికార పార్టీపై విమర్శలు కురిపిస్తున్నాడు. తాజాగా తమిళనాడులోని ఈరోడ్‌లో జరిగిన కార్యక్రమంలో విజయ్ మాట్లాడుతూ.. అధికార పార్టీ డీఎంకే (డీఎంకే) పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎంకేను ఒక "దుష్ట శక్తి"గా అభివరి?ంచిన ఆయన, తన పార్టీని ఒక "స్వఛమైన శక్తి"గా పేర్కొన్నారు. డీఎంకే నాయకత్వం అసహ్యకరమైన రాజకీయాలకు పాల్పడుతూ, తనపై అసత్య ప్రచారాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. తాను ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటానని, ప్రజలు కూడా తన వెంటే ఉన్నారని ఈ సందరరేగా విజయ్ ధీమా వ్యక్తం చేశారు. డీఎంకే, సమస్యలు అనేవి 'ఫెవికాల్' బంధంలా విడదీయలేకుండా కలిసిపోయాయని ఆయన ఎద్దేవా చేశారు.

ప్రస్తుత రాజకీయాల్లో జరుగుతున్న ఈ అపవిత్ర పోకడలు తనకు అర్థం కావడం లేదని, అయితే తమ పార్టీ ఎన్నటికీ అటువంటి నీచ రాజకీయాలకు పాల్పడలేదని ఆయన స్పష్టం చేశారు. విజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు తమిళ రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.

# దేశవ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధం..
## జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన ప్రక్రియ వేగవంతం

మొదటి పేజీ తరువాయి

పేర్ల మార్పుపైనే అభ్యంతరాలు అధికం

వార్డుల పునర్విభజనకు సంబంధించి బుధవారం వరకు 5,905 అభ్యంతరాలు వచ్చాయి. మరో రెండు రోజులు గడువు ఉండడంతో ఏడువేలకు చేరే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే వచ్చిన అభ్యంతరాల్లో ఎక్కువగా పేర్ల మార్పుపై వచ్చాయని అధికారులు చెబుతున్నారు. ఈ పేర్ల మార్పుపై అధికారులు కసరత్తు చేపట్టారు. జనరల్ బాడీ మీటింగ్‌లో వచ్చిన సలహాలు, సూచనలపై టౌన్ ప్లానింగ్, ఎన్నికల విభాగం అధికారులు బుధవారం కసరత్తు ప్రారంభించినట్టు చెబుతున్నారు.

ఎన్నికలకు మరో ఏడాది?

గ్రేటర్ ఎన్నికలు నిర్వహించేందుకు మరో ఏడాది సమయం పట్టే అవకాశముంది. ప్రస్తుతం వార్డుల డీలిమిటేషన్‌కు సంబంధించి ఫైనల్ నోటిఫికేషన్ విడుదలైన తరువాత కార్పొరేషన్‌ను రెండుగా చేయాలా? మూడు చేయాలా? అని ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంది. కార్పొరేషన్ల బౌండరీలు ఫిక్స్ చేసి అధికారులు, సిబ్బందిని కేటాయించనున్నారు. ఆ తరువాతే ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంటుంది. దీంతోపాటు వార్డులకు సంబంధించిన ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత ఎన్నికల సమయంలోనూ మార్పులు చేసే అవకాశముంది. జనాభా, సరిహద్దులు, రిజర్వేషన్లు మార్చే అవకాశాలు ఉన్నాయి.

# సర్పంచ్ ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు, మద్యం రాష్ట్రంలో రూ.11వేల కోట్లు దాటిన ఖర్చు!

మొదటి పేజీ తరువాయి

'పంచాయతీ' చరిత్రలో రికార్డు

రాష్ట్రంలోని 12,728 గ్రామాలకు మూడు దఫాలుగా ఎన్నికలు జరిగాయి. ఇందులో సమారు 1200 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 11,528 గ్రామాల్లో సర్పంచ్ ఎలక్షన్లు జరిగాయి. ఈ గ్రామాల్లో ఎన్నికల కోసం అందరు అభ్యర్థులు చేసిన ఖర్చు సగటున రూ.కోటివరకు ఉంటుందని, రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ఖర్చు రూ.11వేల కోట్లు దాటి ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. నిజానికి గతంలో సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయడం చాలా తక్కువ. కుల సంఘాల సమావేశాలు నిర్వహించి, వారికి కావాల్సిన సాముహిక అవసరాలు తీర్చేవారు. గ్రామంలోని యువతకు క్రికెట్ కిట్స్, ఇతర ఆట సామగ్రిని గిఫ్ట్ గా ఇచ్చేవారు. మరీ తప్పదనుకుంటే రాత్రి పూట దావత్ లు ఇచ్చేవారు. కానీ ఈసారి ఓటర్లకు డబ్బులు సైతం పంచారు.

భూములు, బంగారం అమ్మి

ఎన్నికల బరిలోకి దిగిన అభ్యర్థులు ధనవంతులు కాదు. నాలుగైదు ఎకరాలు ఉన్న రైతులే ఎక్కవ మంది పోటీచేశారు. ఓడిపోతే పరువు పోతుందనే తపనతో అభ్యర్థులు ఖర్చుకు వెనగడుగు వేయలేదు. అందుకోసం మెజార్టీ గ్రామాల్లోని అభ్యర్థులు తమ భూములు, బంగారం అమ్ముకున్నారు. కొందరు కుదువబెట్టి వచ్చిన డబ్బుతో ఎన్నికల ప్రచారానికి ఖర్చుచేశారు. ఆవిధంగా వచ్చిన డబ్బుతో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు పడి ఖర్చుచేశారు. మెజార్టీ గ్రామాల్లో ఓటుకు రూ.1000 పంపిణీ చేయగా కొన్ని గ్రామాల్లో రూ.రెండువేలు, రూ.మూడు వేల మేర పంపిణీ చేశారు. పోటీ తీవ్రంగా ఉన్న గ్రామాల్లో ఏకంగా రూ.ఐదువేలు ఇచ్చారు. పోలింగ్ కు ముందు రోజు ఇంటికి కిలో చెప్పున చికెన్ పంపిణీ, మహిళ ఓటర్లకు చీరలు, గిన్నెలు, ఉంగరాలు, ఇతర వస్తువులను పంచిపెట్టారు. పురుషులకు లిక్కర్ బాటిల్స్ పంపిణీ చేశారు. వీటికి తోడు అదనంగా ఎన్నికల ప్రచారం చేసిన కార్యకర్తలకు రాత్రిపూట మందు పంపిణీ చేయడం పరిపాటిగా మారింది.

# ఉలిక్కిపడ్డ భాగ్యనగరం.. నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపులు

హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే నాంపల్లి కోర్టు సముదాయానికి బాంబు బెదిరింపు రావడం తీవ్ర కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన ఈ బెదిరింపు సమాచారంతో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రంగంలోకి దిగి కోర్టు పరిసరాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో ఉన్న సిబ్బందిని, న్యాయవాదులను బయటకు పంపారు. అనంతరం వెంటనే భద్రతను కట్టుదిట్టం చేసి, ముందస్తు జాగ్రత్తగా కోర్టు కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

రంగంలోకి బాంబు స్క్వాడ్

బాంబు బెదిరింపు నేపథ్యంలో పోలీసులు, బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ , డాగ్ స్క్వాడ్‌తో కలిసి కోర్టులోని ప్రతి గదిని, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను అణువణువూ తనిఖీ చేస్తున్నారు. ఎవరూ లోపలికి రాకుండా ప్రవేశ ద్వారాల వద్ద ఆంక్షలు విధించారు. ఈ బెదిరింపు ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు చేశారు? అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇది ఆకతాయిల పనినా లేక ఏదైనా కుట్ర ఉందా అనే విషయం తనిఖీలు పూర్తయిన తర్వాత వెల్లడి కానుంది.

# మరోసారి డీఎంకే ప్రభుత్వంపై విరుచుకుపడ్డ విజయ్

2027 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) వ్యవస్థాపకుడు, నటుడు విజయ్ అధికార పార్టీపై విమర్శలు కురిపిస్తున్నాడు. తాజాగా తమిళనాడులోని ఈరోడ్‌లో జరిగిన కార్యక్రమంలో విజయ్ మాట్లాడుతూ.. అధికార పార్టీ డీఎంకే (డీఎంకే) పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎంకేను ఒక "దుష్ట శక్తి"గా అభివరి?ంచిన ఆయన, తన పార్టీని ఒక "స్వచ్ఛమైన శక్తి"గా పేర్కొన్నారు. డీఎంకే నాయకత్వం అసహ్యకరమైన రాజకీయాలకు పాల్పడుతూ, తనపై అసత్య ప్రచారాలు చేస్తోందని ఆయన ఆరోపించారు. తాను ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటానని, ప్రజలు కూడా తన వెంటే ఉన్నారని ఈ సందరరేగా విజయ్ ధీమా వ్యక్తం చేశారు. డీఎంకే, సమస్యలు అనేవి 'ఫెవికాల్' బంధంలా విడదీయలేకుండా కలిసిపోయాయని ఆయన ఎద్దేవా చేశారు.

ప్రస్తుత రాజకీయాల్లో జరుగుతున్న ఈ అపవిత్ర పోకడలు తనకు అర్థం కావడం లేదని, అయితే తమ పార్టీ ఎన్నటికీ అటువంటి నీచ రాజకీయాలకు పాల్పడలేదని ఆయన స్పష్టం చేశారు. విజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు తమిళ రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఇదిలా ఉంటే విజయ్ సభకు వేలాది మంది అభిమానులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు ఈ సభ ఉండటంతో తెల్లవారుజామున కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చారు. ఈ క్రమంలో ఓ కార్యకర్త విజయ్ మాట్లాడుతుండగా.. కళ్ళు తిరిగి పడిపోయాడు. దీంతో అప్రమత్తం అయిన పార్టీ నేతలు, వాలంటీర్ల సహాయంతో అక్కడే ఉన్న అంబులెన్స్ సహాయంతో ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతనికి చికిత్స కొనసాగిస్తున్నారు.

# అధికారంలోకి రాగానే అవన్నీ రద్దు చేస్తాం వైఎస్ జగన్ సంచలన ప్రకటన

ప్రభుత్వం కట్టిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ఒక స్కామ్ అని మాజీ సీఎం జగన్ మోన్ రెడ్డి అన్నారు. ఆయా కాలేజీల సిబ్బంది జీతాలు రెండేళ్లు ప్రభుత్వం ఇస్తుందట అని, ఇది మరో పెద్ద స్కామ్ అని ఆయన వ్యాఖ్యానించారు. ఒక మెడికల్ కాలేజీ సిబ్బందికి జీతాల కింద నెలకు దాదాపు రూ.6 కోట్లు ఖర్చవుతాయని, అంటే రెండేళ్లకు దాదాపు రూ.140 కోట్లు అని చెప్పారు. పది కాలేజీలకు కలిపి ఏకంగా రూ.1400 కోట్లు అని , ఇది ఒక పెద్ద స్కామ్ అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారంలోకి రాగానే అవన్నీ రద్దు చేస్తామని, ఈ స్కామ్‌కు పాల్పడిన వారెవ్వరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. రెండు నెలల్లో వారిని జైల్లో పెడతామని, అందుకే చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పబోతున్నామని జగన్ విమర్శించారు. విమర్శించారు.

గవర్నర్ 40 మందికి అనుమతి ఇచ్చారని, లోక్‌భవన్‌కు వెళ్లే ముందు అంబేడ్కర్ విగ్రహం వరకు వెళ్తామని జగన్ చెప్పారు. అక్కణ్నుంచి 40 మందితో కలిసి గవర్నర్‌కి కలుస్తామని చెప్పారు. ఆ తర్వాత కోర్టు తలుపు తడుతామన్నారు. అయినా చంద్రబాబు నిర?యం మార్చుకోకపోతే.. ప్రజా ఉద్యమం కొనసాగిస్తామని వైఎస్ జగన్ హెచ్చరించారు. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాల అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు, సీనియర్ నేతలతో జగన్ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఏకంగా 1,04,11,136 సంతకాలు సేకరించడం జరిగిందని, అవి ఇప్పటికే లోక్‌భవన్ చేరాయని, అక్కడి సిబ్బంది వాటిని పరిశీలించారు కూడా అని జగన్ తెలిపారు.

# ఏపీలో విజృంభిస్తున్న స్క్రబ్ టైఫస్.. 15 మందికి పైగా మృతి

ఏపీలో స్క్రబ్ టైఫస్ కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు రాష్ట్రంలో 9,236మందికి పరీక్షలు నిర్వహించగా 1,806 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. మహమ్మారి కారణంగా 15మంది మరణించారు. అయితే వారు చనిపోవడానికి కారణం స్క్రబ్ టైఫస్ తో పాటు ధీరకాలిక వ్యాధులు ఉండటమేనని వైద్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో నమోదైన కేసుల్లో అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 444 కేసులు నమోదయ్యాయి. కాకినాడలో 183, విశాఖలో 143, వైఎస్ఆర్ కడప జిల్లాలో 118, నెల్లూరు జిల్లాలో 113, విజయనగరంలో 96, తిరుపతిలో 90, గుంటూరులో 85, అనంతపురం జిల్లాలో 83 కేసులు నమోదయ్యాయి.

స్క్రబ్ టైఫస్ కారణంగా ఎక్కువగా మూడు మరణాలు పల్నాడు జిల్లాలో చోటు చేసుకున్నాయి. ఇదిలా ఉంటే పశువులు ఆవాసం ఉండే చోట చిగ్గర్ మైట్ అనే క్రిమి మనుషులను కుట్టడం ద్వారా స్క్రబ్ టైఫస్ సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. పల్లెల్లోనే వీటి కేసులు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. కీటకం కుట్టిన దగ్గర నల్లటి మచ్చ ఏర్పడటంతో పాటు వ్యాధి లక్షణాలు మలేరియాను పోలి ఉంటాయని చెబుతున్నారు. ఒకవేళ లక్షణాలు కనిపిస్తే నిర్లక్షం చేయకుండా వెంటనే చికిత్స తీసుకోవడం ద్వారా ప్రమాదం నుండి బయటపడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# రేవంత్‌రెడ్డి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారు



రేవంత్ రెడ్డి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. వ్యవసాయానికి కరెంట్, నీళ్లు అవసరం అయితే కాంగ్రెస్ మాత్రం యాప్ లు, మ్యాప్ లు కావాలి అంటుందన్నారు. తాజాగా మెదక్‌లో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి వచ్చాక బస్ ఛార్జీలు రెండేళ్లలో రెండింతలు పెరిగాయి.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలని ఆరోపించారు. రైతులకు యూరియా సరిపడ రెండు ప్రభుత్వాలు ఇవ్వట్లేదు.. కాంగ్రెస్ చేసే తుగ్లక్ పనులతో కౌలు రైతులు, రైతుల మధ్య పంచాయితీ జరుగుతుందని విమర్శించారు. ఎరువుల కోసం యాప్ తెచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది.. సింగూరు ప్రాజెక్టుపై ఆధారపడ్డ రైతులకు క్లారిటీ ఇవ్వాలన్నారు. ఒక వేళ నీళ్లు ఇవ్వకుంటే ప్రకటన విడుదల చేసి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు అడుగడుగునా కష్టాలే.. ఈ రోజు వరకు కూడా 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు అంశాల్లో ఫెయిల్ అయ్యిందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. "యాసంగి 1200 కోట్ల బోనస్, వర్షాకాలం రూ. 600 కోట్ల బోనస్ నగదు ఇప్పటి వరకు ఇవ్వలేదు.. రైతు భరోసా ఇప్పటివరకు ఇవ్వలేదు.. మెదక్ రైతులు అగమ్యగోచరంగా ఉన్నారు.. ఘనపురం అనకట్ట నుంచి యాసంగి పంటకు నీళ్లు ఇస్తారా లేదా క్లారిటీ లేదు.. సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల పేరిట నీళ్లు ఖాళీ చేస్తున్నారు.. గత వేసవిలో ప్రాజెక్టు మరమ్మతులు చేసే అవకాశం ఉన్నా చేయలేదు.. ప్రభుత్వం నుంచి స్పష్టత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.. సింగూరు ప్రాజెక్టు ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయానికి జీవనాధారం.. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో బోరు బండ్లు లేవు.. ఇప్పుడు మళ్ళీ బోరు బండ్లు వచ్చాయి.." అని వ్యాఖ్యానించారు.

# కష్టకాలం ముగిసింది అతిపెద్ద తుఫాను నుంచి బయటపడ్డాం- ఇండిగో సీఈవో

మొదటి పేజీ తరువాయి


ఆ తర్వాత సంస్థ తన షెడ్యూల్‌ను పునర్నిర్మించుకుందని అన్నారు. సంస్థను మరింత దృఢంగా తీర్చిదిద్దడంతో పాటు సమస్యకు కారణాలు అన్వేషించడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు.సమస్యకు మూల కారణాన్ని విశ్లేషించేందుకు విదేశీ నిపుణుడిని రంగంలోకి దింపిన విషయాన్ని కూడా సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి అంతరాయాలు ప్రపంచంలోని పెద్ద విమానయాన సంస్థలను కూడా ప్రభావితం చేసినట్లు గుర్తు చేశారు. ఇలాంటి కొన్ని సంక్షోభ పరిస్థితులు మన వ్యవస్థలను బలోపేతం చేయడానికి కూడా సాయపడతాయని అభిప్రాయపడ్డారు. సంక్షోభానికి గల కారణాలను విశ్లేషించి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇకపై ఉద్యోగులు ప్రశాంతంగా ఉండాలని, వారు బాధ్యతలపై దృష్టిపెట్టాలని సూచించారు. 'సంస్థలో ప్రస్తుతం 65 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. సంస్థ ఇప్పటివరకు 850 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలందించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలను ప్రపంచానికి అనుసంధానిస్తూ అత్యంత భద్రతా ప్రమాణాలను పాటిస్తోంది. ఏ లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించామో.. ఆ విధంగానే భారత్‌లో సేవలందిస్తూనే ఉంటాము' అని సీఈవో పీటర్ ఎల్బర్స్ తెలిపారు.

# హిజాబ్ వివాదం.. బీహార్ సీఎం నితీష్ కుమార్‌పై మండిపడ్డ జావేద్ అక్తర్

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఒక ముస్లిం మహిళా వైద్యురాలి పట్ల ప్రవర్తించిన తీరుపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. పాట్నాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఓ మహిళా డాక్టర్ హిజాబ్‌ను నితిష్ కుమార్ బలవంతంగా లాగడంతో విమర్శలు వస్తున్నాయి. ఆయుష్ డాక్టర్లకు సర్టిఫికెట్ల ప్రదానం సందర్భంగా సోమవారం ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై ఇప్పటికే కాంగ్రెస్, ఆర్జేడీ తీవ్రంగా స్పందించాయి. అయితే తాజాగా ఈ ఘటనపై ప్రముఖ సినీ గీత రచయిత జావేద్ అక్తర్ తీవ్రంగా స్పందించారు. ఒక మహిళా డాక్టర్ హిజాబ్‌ను బహిరంగంగా తొలగించడంపై ఆయన విస్మయం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చర్యను తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా జావేద్ అక్తర్ తన అభిప్రాయాన్ని రాసుకోచ్చాడు. మహిళలు సాంప్రదాయ పద్ధతిలో పాటించే 'పర్ధా' (ముసుగు) విధానాన్ని నేను మొదటి నుండి వ్యతిరేకిస్తానన్న విషయం నన్ను తెలిసిన ప్రతి ఒక్కరికీ తెలుసు. అయితే, నేను పర్ధాను వ్యతిరేకించినంత మాత్రాన, ఒక మహిళ పట్ల ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి అనుచితంగా ప్రవర్తించడాన్ని సమర్థించలేం. నితీష్ కుమార్ ఒక ముస్లిం మహిళా డాక్టర్ విషయంలో చేసిన పనిని ఏ రకంగానూ ఆమోదించలేను. ఈ దుశ్చర్యను నేను అత్యంత కఠిన పదజాలంతో ఖండిస్తున్నాను. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వెంటనే బాధితురాలైన ఆ మహిళా వైద్యురాలికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు.



# ప్రతి వీధిలో కడియం దిష్టిబొమ్మను వేళాడదీస్తా..
## మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య హాట్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

లేని పక్షంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజవర్గ పరిధిలోని ప్రతి వీధిలో కడియం శ్రీహరి దిష్టిబొమ్మలను వేళాడదీస్తామని అన్నారు. ఇక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న స్పీకర్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేను కాంగ్రెస్‌లో చేరనేలేదు.. కడియం శ్రీహరి

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులపై తాజాగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించిన విషయం తెలిసిందే. స్పీకర్ నోటీసులపై బుధవారం లిఖిత పూర్వకంగా వివరణ ఇచ్చారు. తాను కాంగ్రెస్‌లో చేరలేదని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్ సభ్యత్వం రద్దుచేసుకోలేదు అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరతానని తాను తాను ఎక్కడ కూడా ప్రకటించలేదు అని వివరణ ఇఛ్చారు.కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం కూడా తీసుకోలేదు అని చెప్పుకొచ్చారు. అయితే, కావాలనే తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కడియం శ్రీహరి ఆవేన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివరణపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరి

# ప్రత్యేక అధికారి అంటూ మోసం చేశాడు
## సోమన్ గుర్తిలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి దాసరి దయాకర్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ఎలాంటి సంబంధం లేనటువంటి ప్రైవేటు వ్యక్తి ప్రత్యేక అధికారి అంటూ పోలింగ్, ఓటింగ్, కౌంటింగ్ వరకు ఉన్న ఒక్కరు కూడా అతను ఎవరు ఎందుకు ప్రశ్నించలేదని తప్పుపట్టారు. కౌంటింగ్ సమయంలో టీ బ్రేక్ అంటూ అందరినీ బయటికి పంపించి ఓట్లల్లో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ తతంగం అంతా ఎన్నికల ఆర్వో, ఇతర అధికారులందరూ కుమ్మక్కై అవతలి వ్యక్తికి సహకరించారంటూ ఆరోపించారు.

అంతేకాకుండా ప్రత్యేక అధికారి అంటూ వచ్చిన ఓ వ్యక్తి పార్టీ వ్యక్తికి బంధువు అని, ఎన్నికల నిర్వహణలో అంతా తానే అవకతలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ విషయమై ఎన్నికల అధికారంలో అడుగగా.. సోమన్ గుర్తికి ఎలాంటి ప్రత్యేక అధికారిని నియమించలేదని గ్రామస్తులకు తెలిపారని అన్నారు. ప్రత్యేక అధికారి ఎవరినీ నియమించకున్నా తాను ప్రత్యేక అధికారిని అంటూ ఉదయం నుంచి రాత్రి వరకు ఉన్నా ఆర్వో ఎందుకు ప్రశ్నించలేకపోయారంటూ తప్పు పట్టారు. ఈ విషయమే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నామని సోమన్ గుర్తి గ్రామస్తులు తెలిపారు. వెంటనే సోమన్ గుర్తి ఎన్నికలపై పూర్తి విచారణ జరిపి, అవకతవకలకు పాల్పడినట్లు రుజువైతే రీపోలింగ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ ధర్నా నిరసన కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాన్ రెడ్డి శివారెడ్డి విశ్వనాథం, నారాయణరెడ్డి, చీమల నర్సింలు, కురువరామయ్య, సురేందర్ రెడ్డి నవాజ్ రెడ్డి జితేందర్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి, సత్యం గౌడ్, సుధాకర్, ఆనందం తదితరులు డిమాండ్ చేశారు.

# భారత్-ఒమన్ మధ్య వాణిజ్య ఒప్పందం.. ఇదొక మైలురాయి అన్న మోడీ

ఇది కేవలం 70 సంవత్సరాల వేడుక మాత్రమే కాదు. ఇది ఒక మైలురాయి. మన శతాబ్దాల వారసత్వాన్ని ఒక సుసంపన్నమైన భవిష్యత్తు వైపు తీసుకువెళ్లాలి." అని మోడీ ఆకాంక్షించారు.

"సముద్రం రెండు చివర్ల చాలా దూరంలో ఉంటాయని.. అయితే అరేబియా సముద్రం మాండవి.. మస్కట్‌ల మధ్య ఒక బలమైన వారధిగా నిలిచింది. ఈ వారధి మన సంబంధాలను.. సంస్క ృతిని, ఆర్థిక వ్యవవస్థను బలోపేతం చేసింది. ఈరోజు పూర్తి విశ్వాసంతో చెప్పగలం. సముద్రపు అలలు.. వాతావరణం మారినప్పటికీ.. భారతదేశం-ఒమన్ మధ్య స్నేహం ప్రతి అలతో పాటు మరింత బలపడుతోంది." అని అన్నారు.

మూడు దేశాల పర్యటన కోసం ప్రధాని మోడీ సోమవారం జోర్డాన్ వెళ్లారు. అక్కడ అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం ఇథియోపియాకు వెళ్లారు. అక్కడ కూడా గౌరవ మర్యాదలు దక్కాయి. ప్రస్తుతం ఒమన్‌లో పర్యటిస్తున్నారు. మూడు దేశాల మధ్య బలమైన వాణిజ్య ఒప్పందాలు జరిగాయి. అమెరికా, చైనా తర్వాత మూడో అతిపెద్ద వాణిజ్య ఒప్పందం ఇదే కావడం విశేషం.

బుధవారం ఒమన్ చేరుకోగానే ఉప ప్రధాని సయ్యిబ్ షిహాబ్ బిన్ తారిక్ అల్ సయిద్‌తో మోడీ సమావేశమై పలు ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై చర్చించారు. ఇరు దేశాల మధ్య ఉన్న మైత్రీ బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా సమాలోచనలు జరిపారు. భారత్-ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లవుతుండటాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఓ ఎగ్జిబిషన్‌ను మోడీ తిలకించారు.

# కేరళ సీఎం పినరయి విజయన్‌కు హైకోర్టులో ఊరట.. ఈడీ షోకాజు నోటీసులపై స్టే

ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డు (కేఐఐఎఫ్బి) మసాలా బాండ్స్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జారీ చేసిన షోకాజ్ నోటీసులపై మూడు నెలల పాటు స్టే విధించింది. ఈ మేరకు జస్టిస్ వీజీ అరుణ్ ధర్మాసనం కేసులో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, మాజీ ఆర్థిక మంత్రి థామస్ ఐజాక్, కేఐఐఎఫ్బి సీఈవో కేఎం అబ్రహాంలకు కూడా కేసులో స్టే వర్తించనుంది.

కాగా, 2019లో కేఐఐఎఫ్బి రూ.2,150 కోట్లను మసాలా బాండ్స్ ద్వారా సేకరించిన విషయంలో తెలిసిందే. ఈ నిధులు రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివ ృద్ధికి ఉపయోగించారు. అయితే, ఈ నిధుల్లో కొం సొమ్మును భూమి కొనుగోలుకు వినియోగించడం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) మార్గదర్శకాలకు విరుద్ధమని ఈడీ ఆరోపించింది. భూమి కొనుగోలు రియల్ ఎస్టేట్ యాక్టివిటీగా పరిగణించి, ఇది ఎక్స్‌టర్నల్ కమర్షియల్ బారోయింగ్స్ (ఈసిబి) నిబంధనలను ఉల్లంఘించారని ఈడీ పేర్కొంది. నవంబర్ 2025లో ఈడీ రూ.467 కోట్ల ఫెమా (ఎఫ్ఈఎంఏ) ఉల్లంఘనలపై సమాధానం ఇవ్వాలని విజయన్, ఐజాక్, అబ్రహాంలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే, తమకు ఈడీ షోకాజు నోటీసుల ఇవ్వడాన్ని సవాలు చేస్తూ వారు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయించడం తాజాగా కేసులో మధ్యంతర ఉత్తర్వులు వెలువడ్డాయి.

# ఆధారాలు ఉన్నా పార్టీ మారలేదనడం ఘోరం.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫైర్

బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టిన స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా తీర్పును వెలువరించడం దురద ృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇవాళ ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా స్పష్టమైన ఆధారాలు ఉన్నా పార్టీ మారలేదని స్పీకర్ చెప్పడం విచారకరమని అన్నారు. భారత రాజ్యాంగం, చట్టాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఏమాత్రం గౌరవం లేదన్నారు. నాడు బీఆర్ఎస్.. నేడు కాంగ్రెస్ పార్టీలు ఫిరాయింపు చట్టానికి నిలువునా తూట్లు పొడిచాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి రాజ్యాంగంపై గౌరవం ఉంటే ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలన్నారు. అదేవిధంగా స్పీకర్ చట్టబద్ధంగా నిర?యం తీసుకోవాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాగా, ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ బుధవారం తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తెల్లం వెంకట్రావు, బండ్ల క ృష?మోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ కీలక నిర?యం తీసుకున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్లుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు.

# వరంగల్‌లో స్మార్ట్ సిటీ,ఎస్సీ గృహాలు,ప్రజాభాగస్వామ్యంపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ: వరంగల్ నగరంలో అమలవుతున్న స్మార్ట్ సిటీ కార్యక్రమాల పురోగతి,షెడ్యూల్డ్ కాస్ట్ (ఎస్సీ) వర్గాలకు అందుబాటు ధరల్లో గృహాల కల్పన,నగరాభివృద్ధి ప్రణాళికల్లో ప్రజల భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డా.కడియం కావ్య పార్లమెంట్‌లో కేంద్ర గృహ,పట్టణ వ్యవహారాల మంత్రిని ప్రశ్నించారు.ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ..వరంగల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు కేవలం మౌలిక వసతుల అభివృద్ధికే పరిమితం కాకుండా,సామాజిక న్యాయం,సమాన అభివృద్ధి దిశగా సాగాలని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు అందుబాటు ధరల్లో గృహాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కేంద్రాన్ని కోరారు.అలాగే నగరాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.వార్డు స్థాయి సమావేశాలు,ప్రజాభిప్రాయ సేకరణ,డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పౌరుల సూచనలు తీసుకోవాలని సూచించారు.వరంగల్‌ను ప్రజల అవసరాలకు అనుగుణంగా,సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ఎంపీ డా. కడియం కావ్య డిమాండ్ చేశారు.ఈ ప్రశ్నకు కేంద్ర గృహనిర్మాణం,పట్టణ వ్యవహారాల సహాయ మంత్రి తోఖాన్ సాహు సమాధానమిస్తూ,తెలంగాణ రాష్ట్రం నుంచి గ్రేటర్ వరంగల్,కరీంనగర్ స్మార్ట్ సిటీస్ మిషన్‌కు ఎంపికయ్యాయని తెలిపారు.డిసెంబర్ 1,2025 నాటికి గ్రేటర్ వరంగల్‌లో మొత్తం ?1,800 కోట్ల వ్యయంతో 119 ప్రాజెక్టులు చేపట్టగా,వాటిలో ?1,498 కోట్ల విలువైన 103 ప్రాజెక్టులు (87 శాతం) పూర్తయ్యాయని,మిగిలిన ?302 కోట్ల విలువైన 16 ప్రాజెక్టులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఎస్సీ వర్గాలకు గృహాల అంశంపై మంత్రి స్పందిస్తూ,భూముల కేటాయింపు,కాలనీల అభివృద్ధి రాష్ట్రాల పరిధిలోని అంశమని,ఆయా రాష్ట్రాలు తమ ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు.స్మార్ట్ సిటీస్ మిషన్ మొత్తం నగర అభివృద్ధి కాకుండా ఏరియా ఆధారిత అభివృద్ధి విధానం (రిట్రోఫిట్టింగ్,రీడెవలప్‌మెంట్,గ్రీన్‌ఫీల్డ్,పాన్-సిటీ స్మార్ట్ సొల్యూషన్స్)ను అనుసరిస్తుందని స్పష్టం చేశారు.ప్రజాభాగస్వామ్యంపై వివరిస్తూ,ప్రతి స్మార్ట్ సిటీలో స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టులు రూపొందిస్తారని,ఇందుకు ప్రజలు,నిపుణులు,వివిధ వర్గాల ప్రతినిధులతో సంప్రదింపులు జరుగుతాయని తెలిపారు.ప్రతి నగరంలో స్మార్ట్ సిటీ అడ్వైజరీ ఫోరం ఏర్పాటు



చేస్తారని,ఇందులో జిల్లా కలెక్టర్,ఎంపీ,ఎమ్మెల్యే,మేయర్,ఎస్పీవీ సీఈఓ,యువత ప్రతినిధులు,సాంకేతిక నిపుణులు సభ్యులుగా ఉంటారని మంత్రి వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ..వరంగల్‌లో సమగ్ర,సమాన అభివృద్ధి జరగాలంటే మౌలిక వసతులతో పాటు అందరికీ అందుబాటులో గృహాలు,ప్రజల భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో సామాజిక,ఆర్థిక అసమానతలు తగ్గించడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

# రసాయన రహిత ప్రకృతి వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పించాలి

### ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ పొందిన కృషి సఖీలకు సర్టిఫికెట్ల ప్రదానం-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్










తెలుగు గళం న్యూస్ జనగామ: జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా,ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ పూర్తిచేసుకున్న కృషి సఖీలకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని గురువారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరై,శిక్షణ పూర్తి చేసిన కృషి సఖీలను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో ప్రతి రైతుకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని అన్నారు.మండల సమాఖ్య సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రధాన అజెండాగా తీసుకోవాలని,అలాగే అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాల స్థాయిలో కూడా ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల నుంచి 30 మంది ప్రసిద్ధి గ్రూపు సభ్యులను ఎంపిక చేసి,మారీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు శిక్షణ అందించినట్లు తెలిపారు.ప్రకృతి వ్యవసాయం అనేది పూర్తిగా రసాయన రహిత వ్యవసాయ విధానమని,ఇందులో స్థానిక ఆవు జాతుల వినియోగం,రైతు పొలంలోనే తయారు చేసే జీవామృతం,ఘన జీవామృతం,బీజామృతం,నీమాస్త్రం,దశపర్ణి వంటి జీవ పదార్థాల వినియోగం ప్రధాన అంశాలుగా ఉంటాయని వివరించారు.ఈ విధానం ద్వారా మట్టి ఆరోగ్యం మెరుగుపడటం,నీటి నిల్వ సామర్థ్యం పెరగటం,పంటల వైవిధ్యం ప్రోత్సహించబడటం,జీవ వైవిధ్యం సంరక్షించబడటం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు.జిల్లాలో తొలి విడతగా ఇప్పటికే 1,875 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించామని,భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేసేందుకు జిల్లా వ్యవసాయ శాఖ ముందుకు వస్తుందని తెలిపారు.శిక్షణ పూర్తిచేసుకున్న కృషి సఖీలు,శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను రైతులకు సమర్థవంతంగా ఎలా చేరవేయాలి,అలాగే భవిష్యత్తులో కృషి సర్కిళ్ల ద్వారా చేపట్టాల్సిన కార్యాచరణపై వారికి స్పష్టమైన మార్గనిర్దేశం చేసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని,నాబార్డ్ ఏజీఎం చైతన్య రవి తంగ,వ్యవసాయ అధికారి శరత్ చంద్ర,డీఆర్డీఏ జిల్లా అధికారి వసంత,అసిస్టెంట్ డీఆర్డీఏ అధికారి నిరుద్దీన్,డీపీఎం నలిని,మారీ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం కార్యకర్తలు మారపాక వెంకటస్వామి,మల్కాపురం ప్రమోద్,రావుల రాజేందర్ గౌడ్,ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ చెవ్వ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అగర్వాల్ ఇనుము కర్మాగార యాజమాన్యం దుర్మార్గ వైఖరి

- చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్న యాజమాన్యం
- పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతుంటే కార్మిక శాఖ మంత్రి స్పందించరా?
- ప్రమాద స్థలాన్ని సందర్శించనీయని యాజమాన్యం
- కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య



తెలుగు గళం న్యూస్ మనోహరబాద్: మనోహరాబాద్ మండల పరిధిలోని రంగాయపల్లి గ్రామంలో ఉన్న అగర్వాల్ ఇనుము కర్మాగార యాజమాన్యం చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడుతూ కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని,ఇలాంటి యాజమాన్యాన్ని శిక్షించే వరకు ఉద్యమం కొనసాగుతుందని భారత కార్మిక సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య హెచ్చరించారు.గురువారం రోజు సీఐటీయూ రాష్ట్ర ప్రతినిధి బృందం కర్మాగారాన్ని సందర్శించగా,యాజమాన్యం ప్రమాదం జరిగిన స్థలాన్ని చూపేందుకు నిరాకరించింది.దీంతో కర్మాగార గేటు ముందు కార్మికులతో మాట్లాడి ధర్నా నిర్వహించి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్.వీరయ్య మాట్లాడుతూ..ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించనీయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.ప్రమాదానికి యాజమాన్యానికి ఎలాంటి బాధ్యత లేదని చెప్పడం సరికాదని,అన్ని సక్రమంగా ఉంటే ప్రమాద స్థలాన్ని ఎందుకు దాచిపెడుతున్నారని ప్రశ్నించారు.కర్మాగారంలో ఇద్దరు కార్మికులు మృతి చెందినా యాజమాన్యం స్పందించిన తీరు అత్యంత అన్యాయమన్నారు.కార్మికులు ప్రాణాలు కోల్పోయినప్పటికీ,దానికి ఎలాంటి సంబంధం లేనట్లు ఉత్పత్తి కొనసాగించడం దుర్మార్గమని విమర్శించారు.కార్మికుల ప్రాణాల కంటే లాభాలే ముఖ్యమా అని ప్రశ్నించారు.ప్రమాదానికి సంబంధించిన వివరాలు వెల్లడించేందుకు యాజమాన్యం ఎందుకు భయపడుతోందని అన్నారు.జిల్లా పాలకాధికారి,కార్మిక శాఖ అధికారులు యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారా? లేక కార్మికుల సంక్షేమానికే ఉన్నారా? అని ప్రశ్నించారు.ప్రమాదంలో కార్మికులు మరణించినా కార్మిక శాఖ మంత్రి స్పందించకపోవడం దారుణమన్నారు.కనీస వేతనం అమలు చేయకుండా కార్మికులతో బలవంతపు శ్రమ చేయిస్తున్నారని,ప్రమాదంలో ఎంతమందికి గాయాలయ్యాయో వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.బీహార్,ఒడిశా,ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి సుమారు 1500 మంది వలస కార్మికులు ఈ కర్మాగారంలో పనిచేస్తున్నారని,వారిని కనీసం మనుషులుగా కూడా చూడటం లేదని విమర్శించారు.చట్టాలను అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకునే హక్కు యాజమాన్యానికి లేదని స్పష్టం చేశారు.అగర్వాల్ కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులకు,అలాగే ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు భారత కార్మిక సంఘం పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ సభ్యులు వై.అడ్డివయ్య,సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.రావు,జిల్లా అధ్యక్షులు బాలమణి,జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి,కోశాధికారి నర్సమ్మ,సహాయ కార్యదర్శులు సంతోష్,ఆసిఫ్,విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంఘటనా కార్యదర్శి గుడాల రవీంద్ర ప్రసాద్,విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధిపై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలన





తెలుగు గళం న్యూస్ జనగామ: జిల్లాలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం జనగాం జిల్లాలోని పెంబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆగాఖాన్ ఫౌండేషన్ సైన్స్ ప్రయోగశాలను,లింగాల ఘనపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంను సందర్శించి పరిశీలించారు.పెంబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని సైన్స్ ప్రయోగశాలను పరిశీలించిన సందర్భంగా ప్రయోగశాలలో అందుబాటులో ఉన్న పరికరాలు,విద్యార్థులకు అందుతున్న ప్రయోగాత్మక శిక్షణ,బోధనా విధానాలు,ప్రయోగశాల వినియోగంపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం పెంపొందించేలా ప్రయోగశాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం లింగాల ఘనపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల భవనాలు,తరగతి గదులు,వసతి గృహ సౌకర్యాలు,మరుగుదొడ్లు,తాగునీటి ఏర్పాట్లు,వంటగది,భద్రతా చర్యలు,విద్యార్థినుల నివాస సౌకర్యాలపై విపులంగా పరిశీలించారు.అవసరమైన మరమ్మత్తులు,మెరుగుదల పనులను గుర్తించి సంబంధిత శాఖలు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ..“పాఠశాలల్లో ఆధునిక సైన్స్ ప్రయోగశాలలు విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి ఎంతో దోహదపడతాయి.అలాగే కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో బాలికలకు సురక్షితమైన,శుభ్రమైన,అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత.మౌలిక వసతుల పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలి”అని తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా బాలికల సంక్షేమ అధికారి,సహాయ వైద్య అధికారి,సామాజిక సంక్షేమ శాఖ విద్యా మరియు పరిపాలన అధికారులు,మండల విద్యాధికారి,ప్రధానోపాధ్యాయులుతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యం

### తరగని ఆదరణ..కాంగ్రెస్‌కు జై కొట్టిన ఓటర్లు

### రాంపురం సర్పంచ్‌గా పెండ్లి శ్రీనివాస్ రెడ్డి భారీ విజయం



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్: గ్రామపంచాయతీ మూడో విడత పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం ఆదరణ తగ్గలేదని రాంపురం గ్రామపంచాయతీ ఫలితాలు స్పష్టం చేశాయి.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పెండ్లి శ్రీనివాస్ రెడ్డి 298 ఓట్ల భారీ మెజార్టీతో సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు.మొత్తం 10 వార్డులకు గాను 5 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించగా,4 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు,ఒక వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపొందారు.ఈ సందర్భంగా గురువారం తెలుగు గళం దినపత్రికతో ప్రత్యేకంగా మాట్లాడిన నూతన సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి..ప్రజలు తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని తెలిపారు.ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఆశీస్సులతో,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి సహకారంతో రాంపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన...రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు,పారిశుధ్యం,వీధి దీపాలు,పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు.అలాగే గ్రామానికి ప్రధాన సమస్యగా ఉన్న నాగారం నుంచి రాంపురం వరకు రోడ్డు సరిగా లేక ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ప్రస్తుతం సింగిల్ లైన్‌గా ఉన్న రోడ్డును వీలైనంత త్వరగా డబుల్ లైన్ రోడ్డుగా మార్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.అలాగే గ్రామంలో ఉపాధి అవకాశాల కల్పనతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని చెప్పారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.చివరగా తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు,తనకు ఓటు వేసి గెలిపించిన రాంపురం గ్రామ ప్రజలకు నూతన సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ అభివృద్ధికై నిరంతరం పాటుపడుతా

## తాళ్ల ఊకల్ సర్పంచ్ తప్పేట్ల శ్రీనివాస్



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్: గ్రామ పంచాయతీ మూడో విడత పోలింగ్‌లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన తప్పేట్ల శ్రీనివాస్ తాళ్ల ఊకల్ గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాళ్ల ఊకల్ గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి,తనను తమ ఇంటి బిడ్డగా భావించి సర్పంచ్‌గా గెలిపించిన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు.ఈ విజయం తనది కాదని,ఇది మొత్తం గ్రామ ప్రజల విజయమని పేర్కొన్నారు.ఎన్నికల వరకే రాజకీయాలని, ఇకపై మనమంతా ఒక్కటేనని స్పష్టం చేశారు.తనకు ఓటు వేసిన వారికీ,వేయని వారికీ అందరికీ తానే సర్పంచ్‌నని పేర్కొన్నారు.తాళ్ల ఊకల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని,ఈ ప్రయాణంలో గ్రామ ప్రజలందరి సహకారం అవసరమని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తన తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తండాల అభివృద్ధి సాధ్యం

## నేతావత్ పర్కల్ జల్ తండా సర్పంచ్ కొండయ్య



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలంలోని నేతావత్ పర్కల్ జల్ తండాలో మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కొండయ్య ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న తండా ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రజలు తనపై పెట్టిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయనని,నిరంతరం తండా గ్రామాభివృద్ధికే కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ ఆశీస్సులతో,పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుని తాండాను అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు."నమ్మకం మీది-బాధ్యత నాది.అధికారం కోసం కాదు,ఆప్యాయత పంచేందుకు,అభివృద్ధిని పెంపొందించేందుకు వచ్చాను.రాజకీయాలకు అతీతంగా పాలన సాగిస్తూ,ప్రగతి దిశగా మన తాండా ప్రయాణం కొనసాగుతుంది"అని సర్పంచ్ కొండయ్య అన్నారు.

# నూతన సర్పంచ్ నీ సన్మానిస్తున్న మాజీ చైర్మన్



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, గాలివారిగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నారెడ్డి కవిత రెడ్డి సుదర్శన్ రెడ్డి సర్పంచ్ గా గెలుపొందిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్ రావు నీ వారి నివాసం బీచ్ రాజ్ పల్లి గ్రామం లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్బంగా నూతన సర్పంచ్ గా ఎన్నికైన కవిత సుదర్శన్ రెడ్డి నీ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై మీ తోడ్పాటు ఎప్పటికీ ఉండాలని నీపై నమ్మకంతో గెలిపించిన మీ గ్రామ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని వారికి పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, సీతారామ్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎల్లయ్య, మాజీ సర్పంచ్ వెంకన్న, నాగేష్, తదితరులు పాల్గొన్నారు

# రేగొండ డబుల్ మర్డర్ కేసు-నేరస్తుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

- తల్లి,పక్కింటి మహిళ హత్యల కేసులో న్యాయం అమలు
- శాస్త్రీయ దర్యాప్తును ప్రశంసించిన న్యాయస్థానం




తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి/రేగొండ: జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలాన్ని గడగడలాడించిన సంచలన ద్విహత్య కేసులో న్యాయం చివరకు విజయం సాధించింది.రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో నిందితుడైన కంచరకుంట్ల రాజు (రాజిరెడ్డి) (45) ను దోషిగా నిర్ధారించిన గౌరవనీయ ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానం,భూపాలపల్లి గురువారం తుది తీర్పు వెలువరించింది.నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించింది.ఈ కేసు అప్పట్లో జిల్లావ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించగా,ఇద్దరు నిరపరాధ మహిళల హత్యకు బాధ్యుడైన నిందితుడికి శిక్ష ఖరారుకావడంతో బాధిత కుటుంబాలు,స్థానికులు కొంతమేర న్యాయసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

"అనుమానాలే ప్రాణాలు తీసిన విషాదం": పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం,నిందితుడు గత కొంతకాలంగా మానసిక అనారోగ్యంతో బాధపడుతూ అనుమానాస్పద స్వభావాన్ని ప్రదర్శించేవాడు.తన తల్లి కంచరకుంట్ల హైమా,అలాగే పక్కింటి మహిళ ఉకంటి లలిత పూజలు,మంత్రాలు చేయించుకుని తనకు హాని తలపెడుతున్నారని భ్రమకు లోనయ్యాడు.ఈ అనుమానాలే చివరకు ప్రాణాంతకంగా మారాయి.2024 జనవరి 4వ తేదీ అర్ధరాత్రి ఇంటివద్ద తల్లి హైమాతో తీవ్ర వాగ్వాదానికి దిగిన నిందితుడు,మాటల తూటాలు క్షణాల్లోనే హింసాత్మక దాడిగా మారాయి.ఇంట్లో ఉన్న రోకలి బండతో తల్లి తలపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.తల్లి కేకలు విని బయటకు వచ్చిన పక్కింటి నివాసి ఉకంటి లలిత పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రయత్నించగా,ఆమెపైనా నిందితుడు విచక్షణారహితంగా దాడి చేశాడు.ఈ దాడిలో లలిత తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్లింది.వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటికీ,పది రోజుల పాటు మృత్యువుతో పోరాడి 2024 జనవరి 14వ తేదీన చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో ఈ ఘటన ద్విహత్య కేసుగా మారింది.

"శాస్త్రీయ పద్ధతుల్లో పక్కా దర్యాప్తు": సంఘటన సమాచారం అందుకున్న వెంటనే రేగొండ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పూర్తిగా సీల్ చేశారు.ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో రక్తపు మచ్చలు,హత్యకు ఉపయోగించిన ఆయుధం తదితర కీలక ఆధారాలను సేకరించారు.ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు,పోస్టుమార్టం నివేదికలు,వైద్య ధృవీకరణ పత్రాలను సమగ్రంగా పరిశీలించారు.డీఎస్పీ ఎ.సంపత్ రావు పర్యవేక్షణలో సీఐలు డి.వేణుచందర్,డి.మల్లేశ్,సీహెచ్.కరుణాకర్ రావు,ఎస్‌ఐలు ఎన్.శ్రీకాంత్,కే.రాజేష్,సీడీఓ జ్యోతి (డబ్ల్యూపీసీ)ల బృందం నిరంతరంగా దర్యాప్తు కొనసాగించింది.ఎలాంటి లోపాలు లేకుండా పక్కా ఆధారాలతో చార్జ్‌షీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.శ్రీనివాస్ నిందితుడిపై ఉన్న ఆరోపణలను ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు,వైద్య ఆధారాలు,ఫోరెన్సిక్ నివేదికల ద్వారా కోర్టులో స్పష్టంగా నిరూపించారు.అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చింది.

"నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదు": ఈ తీర్పుతో నేరాలకు పాల్పడే వారికి చట్టం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో స్పష్టమైన సందేశం వెళ్లిందని పోలీసులు తెలిపారు.ఎలాంటి కారణాలు ఉన్నా హత్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని,చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు.ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి న్యాయస్థానంలో నేరస్తుడికి శిక్ష పడేలా చేసిన పోలీస్ అధికారులను జిల్లా పోలీస్ యంత్రాంగం అభినందించింది.బాధిత కుటుంబాలకు న్యాయం అందించడమే తమ లక్ష్యమని పోలీసులు తెలిపారు.

# క్రీడలతో శారీరక,మానసిక దృఢత్వం పెంపొందింపు

## విద్యార్థుల్లో క్రమశిక్షణ,ఏకాగ్రత,నాయకత్వ లక్షణాల అభివృద్ధే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



తెలుగు గళం న్యూస్ జనగామ: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ,హైదరాబాద్ ఆధ్వర్యంలో జనగామ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో గురువారం పదకొండవ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జ్యోతి ప్రజ్వలన చేసి,భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం దీపశిఖ రీలేను వెలిగించి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల నుండి మార్చ్‌పాస్ట్ వందనం స్వీకరించిన కలెక్టర్,రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పోటీలకు హాజరైన విద్యార్థులను అభినందించారు.జనగామ జిల్లాలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు.క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ,ఏకాగ్రత,నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని తెలిపారు.విద్యార్థులు శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబర్చాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను సమర్థంగా పర్యవేక్షించాలని, శారీరక విద్య ఉపాధ్యాయులు నిష్పక్షపాతంగా పోటీలను నిర్వహించాలని ఆదేశించారు.



జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గురుకుల విద్యాలయాల నుండి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన పూర్ణ ఆనంద్ వంటి ఆదర్శ వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సంయుక్త కార్యదర్శి బి.సక్రు నాయక్,జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి డా.బి.విక్రమ్,జిల్లా విద్యాశాఖ అధికారి కే.జితేందర్ రెడ్డి,మండల విద్యాశాఖ అధికారి జి.శంకర్ రెడ్డి,జనగామ,బహుళ మండల అధికారి హెచ్.అరుణకుమారి,మండల అధికారి ఎస్.విద్యారాణి,ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరావు,ఉప ప్రధానోపాధ్యాయులు అలగోని నరసింహులు గౌడ్,వివిధ కళాశాలల ప్రధానోపాధ్యాయులు,క్రీడల సమన్వయకర్తలు జి.శ్రీనివాస్,డి.కిషన్,అలాగే వివిధ కళాశాలల శారీరక విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ గురుకులాల నుండి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక,నృత్య కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి,కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి.




# ముస్లిం మహిళ పట్ల బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అనుచిత ప్రవర్తన

## తీవ్రంగా ఖండించిన ఐద్వా

## తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్: ఆయుష్ వైద్యుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఒక ముస్లిం మహిళా వైద్యురాలి శిరోవస్త్రాన్ని (హిజాబ్) తొలగించిన తీరుపై అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘం (ఐద్వా) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ,ముఖ్యమంత్రి చర్యను తీవ్రంగా ఖండించింది.

"రాజ్యాంగ విరుద్ధమైన చర్య": రాష్ట్రంలో అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి ఒక మహిళ పట్ల ఇంత అసభ్యంగా,అవమానకరంగా ప్రవర్తించడం సభ్యసమాజం తలదించుకునేలా ఉందని ఐద్వా పేర్కొంది.శిరోవస్త్రం అనేది కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదని,అది ఒక వ్యక్తి యొక్క విశ్వాసానికి,గుర్తింపుకు మరియు వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రతీక అని సంస్థ స్పష్టం చేసింది.మహిళల వస్త్రధారణ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం భారత రాజ్యాంగం కల్పించిన- ఆర్టికల్ 14 (సమానత్వపు హక్కు)ఆర్టికల్ 19 (వాక్ స్వాతంత్ర్యం,భావ వ్యక్తీకరణ) ఆర్టికల్ 21 (జీవించే హక్కు,వ్యక్తిగత స్వేచ్ఛ) ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ) వంటి ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘించడమేనని ఐద్వా హెచ్చరించింది.

"సంస్థాగత వివక్షపై మండిపాటు": క్రమశిక్షణ లేదా పరిపాలన పేరుతో ముస్లిం మహిళలను లక్ష్యంగా చేసుకోవడం సంస్థాగత వివక్షలో భాగమేనని సంఘం ఆరోపించింది.బీహార్ మంత్రి సంజయ్ నిషాద్ మరియు ఇతర రాజకీయ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు అసహ్యకరంగా ఉన్నాయని,ఇవి ఇప్పటికే సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మహిళలను మరింత దూరం చేసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసింది.

"ఐక్య పోరాటానికి పిలుపు": మహిళల గౌరవం,స్వేచ్ఛ మరియు సమానత్వం కోసం అన్ని మహిళా సంఘాలు,ప్రజాస్వామ్య శక్తులు మరియు పౌర సమాజం ఐక్యంగా పోరాడాలని ఐద్వా పిలుపునిచ్చింది.ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన చర్యకు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని,ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

# జనగామ జిల్లాలో ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు

## నిర్వహణలో భాగస్వామ్యం అయిన అన్ని శాఖల అధికారులకు అభినందనలు

## సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



తెలుగు గళం న్యూస్ జనగామ: మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.ఎన్నికల నిర్వహణ లో బాధ్యత యూతంగా పని చేసిన వివిధ శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా..ఎన్నికల ప్రక్రియ ను పకడ్బందీగా నిర్వహించేందుకు సహకరించిన పోలీస్,రెవిన్యూ,పంచాయతీ,విద్య శాఖ,మాస్టర్ ట్రైనర్ లకు,పిఓ,ఓపిఓ మైక్రో అబ్సర్వర్ లకు,జోనల్,రూట్ అధికారులకు,హెల్త్,అంగన్వాడీ టీచర్లకు,విద్యుత్,జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ..ఇలా ఎన్నికల విధుల్లో భాగస్వామ్యం అయిన అన్ని శాఖల అధికారులకు అలాగే ఎన్నికలకు సంబందించిన వివిధ అంశాల పైన విస్తృత కవరేజ్ ఇచ్చిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కృతజ్ఞతలు తెలిపారు.

# రేగొండ రైతువేదికలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహన కార్యక్రమం

## డిసెంబర్ 20 నుంచి యూరియా బుకింగ్ ప్రారంభం - వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. బి. గోపి



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: రైతులకు ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రేగొండ రైతువేదికలో శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. గోపి దృశ్య-శ్రవణ మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా పాల్గొని, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు యాప్ వినియోగంపై సమగ్ర శిక్షణ అందించారు. ముందుగా వ్యవసాయ శాఖ అధికారులు యాప్‌లో నమోదు విధానం, రైతుల వివరాల నమోదు, యూరియా బుకింగ్ ప్రక్రియపై అవగాహన పొందగా, అనంతరం ఎరువుల డీలర్లకు ప్రత్యేకంగా ఈ యాప్ వినియోగంపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,ఈ నెల 20వ తేదీ నుంచి రైతులు తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌లో లాగిన్ అయి యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. రైతులు తమ మొబైల్ నెంబర్ ద్వారా యాప్‌లో లాగిన్ అయి, తాము సాగు చేసిన పంట వివరాలను నమోదు చేసి యూరియాను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలు, సంబంధిత డీలర్ల వివరాలు స్పష్టంగా కనిపిస్తాయని, రైతులు తమకు సమీపంలోని డీలర్‌ను ఎంచుకుని యూరియా పొందవచ్చని వివరించారు. రైతుల భూమి విస్తీర్ణాన్ని బట్టి విడతలవారీగా యూరియా పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఒక ఎకరం భూమి ఉన్న రైతులకు ఒకే విడతలో యూరియా ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల వరకు ఉన్న రైతులకు రెండు విడతలలో ఐదు నుంచి పది ఎకరాల భూమి ఉన్న రైతులకు మూడు విడతలలో యూరియా పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతు యాప్‌లో నమోదు చేసుకున్న వెంటనే ప్రత్యేక ఐడి సృష్టించబడుతుందని, దానికి సంబంధించిన సంక్షిప్త సమాచారం రైతు మొబైల్‌కు వస్తుందని అధికారులు తెలిపారు. ఆ ఐడితో పాటు రైతు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ పుస్తకం కాపీ తీసుకుని సంబంధిత డీలర్‌ను సంప్రదించాలి. డీలర్ రైతు వివరాలను ధృవీకరించి, డీలర్ లాగిన్‌లో రైతు ఐడిని నమోదు చేసి, రైతు కోరుకున్న యూరియా బస్తాలను పంపిణీ చేస్తారని వివరించారు. ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులతో పాటు కౌలు రైతులు కూడా నమోదు చేసుకుని యూరియా పొందవచ్చని అధికారులు స్పష్టం చేశారు. దీనివల్ల యూరియా దుర్వినియోగం అరికట్టి, అర్హులైన రైతులకు మాత్రమే ఎరువులు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు భూపాలపల్లి ఎన్. రమేష్,మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.నాగరాజు,బి.గోవర్ధన్,ఎం.ప్రవళిక,ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు మరియు పోస్టర్ ప్రజెంటేషన్



తెలుగు గళం న్యూస్ హన్మకొండ: స్థానిక కాకతీయ ప్రభుత్వ స్వయంప్రతిపత్తి కళాశాలలో 'రోడ్డు భద్రతా కార్యక్రమం'లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పోస్టర్ ప్రజెంటేషన్ మరియు రోడ్డు భద్రతా ఎక్స్‌పో అలరించాయి. రోడ్డు ప్రమాదాల నివారణ,ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థులు రూపొందించిన నమూనాలు,ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇంగ్లీష్ విభాగం,ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు,ఎన్.సి.సి మరియు లిటరరీ క్లబ్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తాము సిద్ధం చేసిన ఎగ్జిబిట్స్ గురించి ఎంతో ఉత్సాహంగా వివరిస్తూ,సామాజిక బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శ్రీనివాస్ విద్యార్థుల సృజనాత్మకతను,అంకితభావాన్ని అభినందించారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు వస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన చొరవను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అధ్యాపక బృందానికి,విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులను ప్రోత్సహించి,తమ ఆశీస్సులు అందించిన ప్రిన్సిపాల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు,విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# యాప్ ద్వారానే యూరియా బుకింగ్-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**డిసెంబర్ 20 నుంచి జిల్లాలో యూరియా విక్రయాలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారానే జరుగుతాయి**
**అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేస్తూ,అర్హులైన రైతులకు నేరుగా యూరియా అందించడమే లక్ష్యం**
**రైతులు తమ పంట విస్తీర్ణం ఆధారంగా యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి**
**బుక్ చేసుకున్న 48 గంటల్లోపు డీలర్ వద్ద యూరియా తీసుకోవాలి**
**ఆఫ్ లైన్ విక్రయాలు జరిపినా,రైతు రిజిస్టర్ నిర్వహించకపోయినా డీలర్లపై చర్యలు**




తెలుగు గళం న్యూస్ జనగామ,డిసెంబర్ 18:రైతులకు యూరియా పంపిణీలో పారదర్శకత పెంచేందుకు మరియు వేగవంతంగా ఎరువులు అందించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

"డిసెంబర్ 20 నుంచి అమలు": జిల్లాలో ఈ నెల 20వ తేదీ నుంచి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని,ఆఫ్‌లైన్ విక్రయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు తమ ఆధార్ నంబర్ ద్వారా యాప్‌లో నమోదు చేసుకుని, స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

"పంట విస్తీర్ణం యూరియా కోటా వివరాలు": పంట సాగు విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా స్లాట్లు కేటాయించడం జరుగుతుంది. 0-1 ఎకరం:1 స్లాట్. 1-5 ఎకరాలు: 2 స్లాట్లు (15 రోజుల విరామంతో). 5-20 ఎకరాలు: 3 స్లాట్లు (15 రోజుల విరామంతో). 20 ఎకరాలకు పైగా: 4 స్లాట్లు.

"ముఖ్య నిబంధనలు": యూరియా బుక్ చేసిన 48 గంటల లోపు రైతులు తమకు కేటాయించిన డీలర్ వద్ద నుంచి ఎరువులు తీసుకోవాలి. రైతు ఫోన్‌కు వచ్చే ఓటిపి ఆధారంగానే యూరియా జారీ చేయబడుతుంది. ప్రతి డీలర్ తప్పనిసరిగా 'రైతు రిజిస్టర్' నిర్వహించి,అందులో ఆధార్ మరియు బుకింగ్ ఐడీ వివరాలు నమోదు చేయాలి. గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు ఈ యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని,డిఎఓ,డిసిఓ మార్క్‌ఫెడ్ అధికారులు మరియు ఏడీఏలు,ఎంఏఓలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీచట్టాన్ని పథకంగా మార్చడం కూలీల పొట్టలు కొట్టడమే

**జిఆర్ఎంజి బిల్లును రద్దు చేయాలి**
**కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్**





నర్సింహులపేట, 18 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్ ): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) బిల్లు, 2025 (విబి-జిఆర్ఎఎంజి) ద్వారా కూలీల పొట్టలు కొట్టాలని బీజేపీ సర్కార్ యోచిస్తుందని తక్షణమే ఆ బిల్లును రద్దుచేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపిఎస్) జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ డిమాండ్ చేశారు నరసింహుల పేట మండల కేంద్రంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో పని చేసే హక్కు ఉద్దేశ్యంతో ఎంఎన్ఆర్ఇజిఎ చట్టం సాధించబడిందన్నారు బీజేపీ 12ఏండ్ల పాలన ఈ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు అనేక చట్టాలను రద్దు చేస్తూ బిల్లుల రూపంలో తెస్తూ ఓవైపున కార్పొరేట్ శక్తులకు ఎర్రతివాచి పరుస్తూ మరోవైపు కార్మికుల వ్యవసాయ కూలీల పొట్టలు కొట్టే విధంగా ఇప్పటికి రాజ్యాంగబద్ధంగా ఉన్న చట్టాలన్నింటిని తొలగిస్తుందన్నారు ఆ క్రమంలోనే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేవలం గాంధీ పేరు మార్చడమే కాదని , చట్టాన్ని పథకం గా మారుస్తున్నారని చెప్పారు గతంలో పూర్తిగా నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తో నడిపించే ఈ చట్టాన్ని ఇప్పుడు కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40 శాతం బడ్జెట్ కేటాయించాలని నిబంధన ఈ బిల్లులో ఉందన్నారు దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర భారం పడుతుందన్నారు పని గ్యారంటీ హామీతో కూడిన ఉపాధిని 100రోజుల పని దినాల నుండి 125రోజులకు పెంచుతామన్న మాటలు నీటి మూటలుగా మారాయని చెప్పారు ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ కూలీలకు సరైన పద్ధతిలో పని కల్పించలేదన్నారు కేవలం 30 నుంచి 50 దినాలు మాత్రమే కల్పించి చట్టాన్ని నీరుగార్చారని చెప్పారు బడ్జెట్ కేటాయింపులలో కోత విధించారని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ బిజెపి సైతాంతిక పునాది నుండి మహాత్మాగాంధీ పేరును తొలగిస్తూ చేసిన చర్య శోచనీయం అన్నారు నాడు స్వాతంత్ర ఉద్యమానికి ద్రోహం చేసిన విధంగానే నేడు బీజేపీ విధానం ఉందన్నారు ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తూ 200పని దినాలు కల్పిస్తూ కనీస వేతనం అమలు అయ్యేటట్టు చేయాలన్నారు 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు తెచ్చిన విధంగా ప్రభుత్వం నేడు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ పథకంగా మారుస్తుందన్నారు ఈ విధానాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని చెప్పారు గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని చెప్పారు కురంది సురేష్ స్వామి ఉన్నారు

# కడియం శ్రీహరి ఓ రాజకీయ బహురూపి..సిగ్గుంటే వెంటనే రాజీనామా చేయ్-డాక్టర్ తాటికొండ రాజయ్య ధ్వజం



తెలుగు గళం న్యూస్ హన్మకొండ /స్టేషన్ ఘన్‌పూర్: జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నేత డాక్టర్ తాటికొండ రాజయ్య నిప్పులు చెరిగారు. కడియం శ్రీహరి సమర్పించిన అఫిడవిట్ ఆయన దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని విమర్శించారు. ఈ సందర్భంగా రాజయ్య మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కడియం తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

"అఫిడవిట్ డ్రామాలు ఆపాలి": "నేను బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని స్పీకర్ కి అఫిడవిట్ ఇవ్వడం కడియం శ్రీహరి నైతిక పతనానికి నిదర్శనం. ఇన్ని రోజులు కాంగ్రెస్ కండువా కప్పుకుని,రేవంత్ రెడ్డి పక్కన కూర్చుని కేసీఆర్ ని,కేటీఆర్ ని తిట్టినప్పుడు నీ సిగ్గు ఎక్కడికి పోయింది కడియం"అని రాజయ్య ప్రశ్నించారు. 74 ఏళ్ల వయసులో రామాహరి అనాల్సింది పోయి..ఇలాంటి నీతిమాలిన రాజకీయాలు చేయడం తగునా అని మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజలను మోసం చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచి,వారి నమ్మకాన్ని నట్టేట ముంచి కాంగ్రెస్‌లోకి వెళ్లావని,ఇప్పుడు అనర్హత వేటు పడుతుందనే భయంతో మళ్ళీ పాత పార్టీ జపం చేస్తున్నావని రాజయ్య ఎద్దేవా చేశారు. "స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలు నిన్ను ఛీత్కరించుకుంటున్నారు. అటు కాంగ్రెస్ కార్యకర్తలను,ఇటు బిఆర్ఎస్ శ్రేణులను ఇద్దరినీ వంచించిన చరిత్ర హీనుడివి నువ్వు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "నీకు నిజంగా దమ్ముంటే,నీతి ఉంటే వెంటనే నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయి. ప్రజా క్షేత్రంలోకి రా..ప్రజలే నీకు తగిన బుద్ధి చెబుతారు. "రాజీనామా చేయకుండా నియోజకవర్గంలో తిరిగితే గ్రామ గ్రామాన దిష్టిబొమ్మలు తగలబెట్టి ప్రజలే నిన్ను అడ్డుకుంటారని హెచ్చరించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ ని కూడా తప్పుదోవ పట్టిస్తూ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని రాజయ్య ఆరోపించారు.?"కడియం శ్రీహరి..నీ బతుకు చెడ! అధికార దాహంతో ప్రజలను,పార్టీని మోసం చేసిన నిన్ను స్టేషన్ ఘన్‌పూర్ గడ్డపై తిరగనివ్వం. నీ పాపం పండే రోజు దగ్గర్లోనే ఉంది"అంటూ రాజయ్య తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు.



# రాత్రి చేసిన చపాతీలు ఉదయం తింటున్నారా? అయితే ఇది తెలుసుకోండి



హెల్త్ న్యూస్, 18 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): చాలా మంది సౌకర్యం కోసం రాత్రి చేసిన చపాతీలను ఉదయం తింటుంటారు. రాత్రి మిగిలిపోయిన చపాతీలను వెంటనే పారేయాల్సిన అవసరం లేదు. ఆయుర్వేదం ప్రకారం ఉదయం సద్దె రొట్టె (రాత్రి చేసిన చపాతీలు) తినడం ఆరోగ్యానికి కొంతమేరకు మంచిదని చెబుతారు. అయితే వాటిని సరైన విధంగా నిల్వ చేయడం చాలా ముఖ్యం. రాత్రి చేసిన చపాతీలను బయట ఉంచితే బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి, ముఖ్యంగా వేసవికాలంలో అవి త్వరగా పాడవుతాయి.

రాత్రి మిగిలిన చపాతీలను ఫ్రిజ్‌లో సరిగ్గా నిల్వ చేసి, ఉదయం పూర్తిగా వేడి చేసి తినడం మంచిది. చల్లగా లేదా అర్ధం వేడి చేసిన చపాతీలు తినడం వల్ల జీర్ణ సమస్యలు, గ్యాస్, అసిడిటీ వంటి ఇబ్బందులు రావచ్చు. అలాగే ఎక్కువ రోజుల పాటు నిల్వ చేసిన చపాతీలలో పోషక విలువలు తగ్గిపోతాయి. అందువల్ల వీలైనంత వరకు తాజా చపాతీలను తీసుకోవడం ఆరోగ్యానికి ఉత్తమం. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే రాత్రి చేసిన చపాతీలను సరైన జాగ్రత్తలతో ఉదయం తీసుకోవాలి.

ఆరోగ్య నిపుణుల ప్రకారం, సరైన విధంగా నిల్వ చేసి తీసుకున్న రాత్రి చపాతీలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడవచ్చు. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఉపయోగపడుతాయని చెబుతున్నారు. అధిక ఫైబర్ ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇవి ఉపయుక్తంగా ఉంటాయి, ఎందుకంటే ఆకలిని తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంచి, మలబద్ధకం మరియు రక్తపోటు వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వవచ్చని అంటున్నారు.

ఈ సమాచారం మొత్తం మేము ఇంటర్నెట్ ద్వారా సేకరించినది మాత్రమే. ప్రతి వ్యక్తి శరీర నిర్మాణం భిన్నంగా ఉంటుంది కాబట్టి, ఈ సూచనలను అనుసరించే ముందు తప్పకుండా వైద్యులు లేదా ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.

# కరివేపాకును కాపాడుకుందాం

హెల్త్ న్యూస్, 18 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): వాతావరణ మార్పులు మొకలకు సవాల్‌గా మారుతాయి. చలికాలంలోనైతే తగినంత సూర్యరశ్మి అందకపోవడంతో మొకలు త్వరగా వాడిపోతాయి. ఇలా వాడిపోయే మొక్కల్లో కరివేపాకు ఒకటి. ఇది చలికాలంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటుంది. ప్రతి ఇంట్లో ఉండే కరివేపాకు మొకను ఎలా రక్షించుకోవాలో తెలుసుకుందాం

సూర్యరశ్మి లేకపోవడం వల్ల కరివేపాకు మొకలో ఎదుగుదల లోపిస్తుంది. నిరంతరం నీడలో ఉండటం మూలంగా దాని ఆకులు బలహీనంగా, పసుపు రంగులోకి మారి రాలిపోతుంటాయి. మొక్కలపై తక్కువ సూర్యరశ్మి వస్తున్నట్లయితే వెంటనే అలర్ట్ అవ్వండి. రోజులో కనీసం 5-6 గంటలు.. వాటికి సూర్యరశ్మి లభించేలా చూడండి. అప్పుడే మొక్కలో కొత్త ఎనర్జీ పుట్టుకొస్తుంది. ఇక నీరు పెట్టే విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాలి. నీరు పెట్టేముందు మట్టిని తనిఖీ చేసి.. నేల పొడిగా ఉన్నప్పుడే నీళ్లు పెట్టండి. నీరు ఎక్కువగా పెడితే.. మొక బలహీనపడి కుంగిపోతుంది. పోషకాలు ఎకువగా ఉంటే.. కరివేపాకు మొక్కలు బాగా పెరుగుతాయి. ఆవు పేడ (ఎండినది) లేదా వర్మీ కంపోస్ట్‌ను కలిపిన మట్టిని వాడటం వల్ల.. మొక్కలకు కావాల్సిన పోషకాలు లభిస్తాయి. ఇక రసాయన మందులకు దూరంగా ఉండేలా.. ఇంట్లోనే సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం.. బియ్యాన్ని తేలికగా రుబ్బి నీటిలో నానబెట్టాలి. ఆ నీటిని వడకట్టి బియ్యాన్ని ఒక కంటైనర్‌లో నిల్వ చేసుకోవాలి. దీన్ని కరివేపాకు మొకలకు ఎరువుగా వాడొచ్చు. పులియబెట్టిన మజ్జిగ, ఎండబెట్టిన వేపాకు కూడా కరివేపాకు మొక్క ఎదుగుదలలో ఉపకరిస్తాయి.



# హైబీపీ సమస్యతో బాధపడుతున్నారా..? అయితే ఈ సింపుల్ చిట్కాలను పాటించండి..!

హెల్త్ న్యూస్, 18 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): ప్రస్తుత కాలంలో మనలో చాలా మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. వయసు పైబడిన వారిలోనే కాకుండా యువతలో కూడా మనం ఈ సమస్యను చూడవచ్చు. మారిన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, ఆందోళన, అధిక బరువు, శరీరానికి తగినంత శ్రమ లేకపోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది అధిక రక్తపోటు బారిన పడుతున్నారు. ఒక్కసారి ఈ సమస్య బారిన పడితే ఇక ప్రతిరోజూ మందులు మింగాల్సిందే. అయితే ఇప్పుడు చెప్పే సాధారణ చిట్కాలను పాటించడం వల్ల రక్తపోటు నుండి బయటపడడమే కాకుండా భవిష్యత్తులో కూడా ఈ సమస్య బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. రక్తపోటును సహజంగా తగ్గించే చిట్కాల గురించి ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

బరువు తగ్గాలి..

అధిక రక్తపోటుతో బాధపడే వారు ముందుగా శరీర బరువును తగ్గించుకోవాలి. 3 నుండి 5 కిలోల బరువు తగ్గడం కూడా అధిక రక్తపోటుపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం వల్ల కూడా రక్తపోటును తగ్గించుకోవచ్చు. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, కొవ్వు తక్కువగా ఉండే పాల ఉత్పత్తులు, కొలెస్ట్రాల్ తక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తపోటుకు వాడే మందుల మోతాదును గణనీయంగా తగ్గించుకోవచ్చు. అదేవిధంగా రక్తపోటుతో బాధపడే వారు ప్రతిరోజూ



వ్యాయామం చేయాలి. రోజూ 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తపోటుతో బాధపడే వారు వారు తీసుకునే ఆహారంలో సోడియం తగ్గించుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

మద్యం మానేయాలి..

అధిక రక్తపోటు ఉన్నవారు రోజూ 1500 మిల్లీగ్రాముల కంటే ఎక్కువగా సోడియంను తీసుకోకూడదు. ఇలా చేయడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుంది. అంతేకాకుండా మద్యం సేవించడం వల్ల కూడా రక్తపోటు పెరుగుతుంది. రక్తపోటుతో బాధపడే వారు పూర్తిగా మద్యం తీసుకోవడం మానేయాలి లేదా మద్యం తీసుకోవడం తగ్గించాలి. ఇక కాఫీ తీసుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికి రక్తపోటు ఉన్నవారికి ఇది మంచిది కాదు. కాఫీ తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. కనుక రక్తపోటుతో బాధపడే వారు కాఫీ తాగడాన్ని తగ్గించాలి.

సరైన నిద్ర అవసరం..


అదేవిధంగా నిద్రలేమి కారణంగా కూడా రక్తపోటు వస్తుంది. కనుక 6 నుండి 8 గంటలు కచ్చితంగా నిద్రించాలి. దీని వల్ల రక్తపోటు స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఒత్తిడితో బాధపడే వారిలో కూడా రక్తపోటు స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కనుక రోజూ ధ్యానం, యోగా వంటివి చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. దీంతో రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇక ధూమపానం కూడా రక్తపోటు స్థాయిలను గణనీయంగా పెంచుతుంది. ఇది రక్తనాళాలకు కూడా హానిని కలిగిస్తుంది. కనుక రక్తపోటుతో బాధపడే వారు ధూమపానానికి పూర్తిగా దూరంగా ఉండడం మంచిది. ఈ విధమైన చర్యలను తీసుకోవడం వల్ల రక్తపోటు స్థాయిలు తగ్గడమే కాకుండా భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చివరి టీ20కి గిల్ దూరమే..రంగంలోకి ఆ ప్లేయర్ ?



స్పోర్ట్స్ న్యూస్, 18 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): దక్షిణాఫ్రికా తో జరుగుతున్న టీ20 సిరీస్ లో వరుసగా విఫలమవుతున్న గిల్, తాజాగా గాయం బారిన పడ్డాడు. దీంతో నిన్న లక్నో వేదికగా జరగాల్సిన మ్యాచ్ లో గిల్ ఆడటం లేదని ప్రకటన కూడా వచ్చింది. గిల్ స్థానంలో సంజు శాంసన్ బరిలోకి దిగుతాడని ప్రచారం సాగింది. కానీ చివరకి అసలు 4వ టీ20 మ్యాచ్ జరగకుండానే పొగ మంచు అడ్డుపడింది. ఈ తరుణంలో మ్యాచ్ రద్దు అయింది. అయితే, రేపు భారత్-దక్షిణాఫ్రికా చిట్ట చివరి టీ20 జరుగనుంది. అహ్మదాబాద్ వేదికగా ఈ మ్యాచ్ నిర్వహించనున్నారు. అయితే, ఈ మ్యాచ్ కు కూడా గిల్ దూరం కానున్నాడట. కాలి వేలికి గాయం కారణంగా దూరం కానున్నాడట. దీంతో మరోసారి గిల్ ప్లేస్ లో సంజుకే అవకాశం రానున్నట్లు సమాచారం అందుతోంది.

# క్యూట్ లుక్స్ లో స్మృతి, పెళ్లి రద్దు తర్వాత తొలిసారి!



స్పోర్ట్స్ న్యూస్, 18 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): పలాస్ ముచ్చల్ తో పెళ్లి రద్దు అయిన తర్వాత తొలిసారి క్యూట్ లుక్స్ లో మెరిసింది భారత క్రికెటర్ స్మృతి మంధాన. వన్ ప్లస్ బ్రాండ్ 12వ వార్షికోత్సవం సందర్భంగా స్మృతి మంధాన గ్రాండ్ అంబాసిడర్ గా ప్రకటించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే బెంగళూరులో వన్ ప్లస్ "Rise as One" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవెంట్ కు స్మృతి మంధాన హాజరయ్యారు.

ఈ ఈవెంట్ నేపథ్యంలో వైట్ డ్రెస్సులో మెరిశారు. గతంలో ఎన్నడు లేని విధంగా కొత్త లుక్ లో కనిపించారు. స్మృతి మంధానను చూసిన ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. పెళ్లి క్యాన్సిల్ అయిన తర్వాత మరింత అందంగా స్మృతి మంధాన కనిపిస్తోందని కొంత మంది కామెంట్స్ చేస్తున్నారు. పెళ్లి క్యాన్సిల్ అయిన విషయాన్ని మర్చిపోయేందుకు స్మృతి మంధాన ఇలా జనాల మధ్యకు వచ్చి సందడి చేస్తున్నట్లు మరికొంతమంది అంటున్నారు. కాగా, స్మృతి, పలాస్ ముచ్చల్ ఇద్దరూ ప్రేమించుకుని, పెళ్లి చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, చివరి క్షణంలో వీళ్ల పెళ్లి రద్దు అయింది.

# శ్రీలంక కోచ్‌గా టీమిండియా మాజీ ప్లేయర్



స్పోర్ట్స్ న్యూస్, 18 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): 2026 టీ20 ప్రపంచ కప్ కోసం ఇప్పటికే అన్ని జట్లు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం టీమిండియా టీ20 సిరీస్ ఆడుతుండగా, ఇతర జట్లు వివిధ మార్గాల్లో తమను తాము బలోపేతం చేసుకోవడంపై ప్రత్యేక దృష్టిసారించాయి. ఈ మెగా టోర్నమెంట్ సహ-ఆతిథ్య భాగస్వామి శ్రీలంక కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకుంది. ఇంతకీ శ్రీలంక క్రికెట్ టీం తీసుకున్న ఆ నిర్ణయం ఏంటి, ఆ నిర్ణయానికి టీమిండియా మాజీ ప్లేయర్‌తో ఎలాంటి సంబంధం ఉంది అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

శ్రీలంక క్రికెట్ జట్టు టీ20 ప్రపంచ కప్ గెలవడానికి దాదాపు 12 సంవత్సరాలుగా ఎదురుచూస్తుంది. ఈక్రమంలో రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో కచ్చితంగా విజయం సాధించి కప్‌ను ముద్దాడాలని పక్కా ప్రణాళికలు రచిస్తుంది. ఇందులో భాగంగానే టీమిండియా మాజీ క్రికెటర్, కోచ్ . శ్రీధర్‌ను టీ20 ప్రపంచ కప్ వరకు శ్రీలంక క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్‌గా నియమించింది. నిజానికి శ్రీధర్ ఒక అంతర్జాతీయ క్రికెట్ జట్టుకు ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించడం ఇదే తొలిసారి. అయితే ఇటీవల ఆయన శ్రీలంక నేషనల్ హై పెర్ఫార్మెన్స్ సెంటర్‌లో 10 రోజుల పాటు ఫీల్డింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. దీంతో ఆయనకు శ్రీలంక ఆటగాళ్లతో కలిసి పనిచేసిన అనుభవం లభించింది.

శ్రీధర్ శ్రీలంక జట్టుతో కలిసి టీ20 ప్రపంచ కప్‌కు ముందు రెండు ముఖ్యమైన విదేశీ పర్యటనలలో పని చేయనున్నాడు. మొదట ఆయన పాకిస్థాన్‌లో జరిగే టి20 సిరీస్ కోసం శ్రీలంక కోచింగ్ సిబ్బందిలో భాగంగా ఉంటాడు. ఆ తర్వాత ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ పర్యటనకు జట్టును సిద్ధం చేయనున్నాడు. ఆ తర్వాత ఆయన ప్రపంచ కప్ కోసం జట్టును సిద్ధం చేయడంలో భాగంగా ఉండనున్నాడు. హైదరాబాద్ స్పిన్నర్ అయిన శ్రీధర్ (55) భారత క్రికెట్ జట్టు కోచింగ్ సిబ్బందిలో చాలా కాలం సభ్యుడిగా ఉన్నాడు. 2014 లో ఆయన మొదట టీమిండియా ఫీల్డింగ్ కోచ్‌గా ఎంపికయ్యాడు. ఆ తరువాత ఆయన రవిశాస్త్రి సిబ్బందిలో భాగంగా ఉండి, 2021 వరకు ఫీల్డింగ్ కోచ్‌గా టీమిండియా తరుపున పని చేశాడు.

# మ్యాచ్ రద్దుపై ఫాన్స్ ఫైర్.. స్పందించిన బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్!



స్పోర్ట్స్ న్యూస్, 18 డిసెంబర్ (తెలుగు గళం న్యూస్): భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య బుధవారం లక్నోలో జరగాల్సిన నాలుగో టీ20 మ్యాచ్ రద్దైన విషయం తెలిసిందే. స్టేడియం పరిసరాల్లో భారీ పొగమంచు కారణంగా టాస్ కూడా పడకుండానే మ్యాచ్ రద్దయింది. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.25 వరకు అంపైర్లు పలుమార్లు మైదానాన్ని పరిశీలించారు. పొగమంచు ప్రభావం ఎక్కువగా ఉండడంతో చివరికి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో అభిమానులు తీవ్ర నిరాశతో మైదానం వీడారు. మరోవైపు అభిమానులు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాచ్ వేదికల ఎంపిక విషయంలో వాతావరణ పరిస్థితులను బీసీసీఐ అస్సలు పరిగణనలోకి తీసుకోలేదని కామెంట్ల వర్షం కురిపించారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రతిసారి అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు.

అభిమానుల ఆగ్రహం నేపథ్యంలో బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. ఇకపై వేదికల ఎంపిక విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. 'లక్నోలో భారత్, దక్షిణాఫ్రికా టీ20 రద్దు కావడం ప్రతి ఒక్కరిని తీవ్ర నిరాశకు గురిచేసింది. నాలుగో టీ20 కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. మ్యాచ్ జరిపించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించాం. పొగమంచు కారణంగా మాక్ రద్దు చేయాల్సి వచ్చింది. డిసెంబర్ 15 నుంచి జనవరి 15 వరకు పొగమంచు ఎక్కువగా ఉంటుంది. భవిష్యత్తులో మ్యాచ్‌ల షెడ్యూళ్ల విషయంలో ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటాం' అని రాజీవ్ శుక్లా చెప్పారు. ఇక చివరి టీ20 మ్యాచ్ శుక్రవారం అహ్మదాబాద్లో జరగనుంది.

# సినిమా న్యూస్



## షూటింగ్‌లో తీవ్రంగా గాయపడ్డ ఆది.. అసలేం జరిగిందంటే?

షూటింగ్ సమయంలో నటీనటులు గాయపడటం కొత్తేమి కాదు. ఎంతో మంది హీరోలు యాక్షన్ సీన్స్ చేస్తుండగా.. గాయపడ్డారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ అవాంఛనీయ ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల 'కాంతార:చాప్టర్1' షూట్ జరుగుతండగా.. ఏకంగా ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇలాంటి సంఘటనలు ఇటీవల చాలానే చోటుచేసుకుంటూ అభిమానుల్లో ఆందోళనను కలిగిస్తున్నారు. తాజాగా, మరో హీరో యాక్షన్ సీన్స్ చేస్తుండగా.. గాయపడినట్లు మూవీ మేకర్స్ వెల్లడించారు. ఆది సాయి కుమార్ 'శంబాల' మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ సినిమాకు సంబంధించిన యాక్షన్ సీన్స్ షూట్ జరుగుతుండగా.. అనుకోకుండా.. ఆది తీవ్రంగా గాయపడ్డారు.

రాత్రి పూట షూటింగ్‌లో చాలామంది నటీనటులున్నారు. వారి కోసం ఆది రెస్ట్ తీసుకోకుండా గాయాలతోనే రాత్రి మొత్తం షూటింగ్‌లో పాల్గొని సినిమా పట్ల తనకున్న డెడికేషన్‌ను చూపించారని చిత్రబృందం ప్రశంసలు కురిపించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానులు కాస్త ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు కోలుకున్నాడా? లేదా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు అయితే ఆదిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కాగా.. యుగంధర్ ముని దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'శంబాల' ఏ మిస్టిక్ వరల్డ్ అనే ట్యాగ్‌లైన్‌తో రాబోతుంది.

ఇందులో ఆదికి జోడీగా అర్చనా అయ్యర్ నటిస్తుంది. ఈ చిత్రాన్ని రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు. షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న 'శంబాల' క్రిస్మస్ కానుకగా విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన అన్ని బిజినెస్‌లు క్లోజ్ అయ్యాయి. హాట్ కేక్‌లా ఓటీటీ, శాటిలైట్స్ రైట్స్ భారీ ధరకు అమ్ముడయ్యాయి. నైజాంలో మైత్రీ ఏపీలో సీడెడ్‌లో ఉషా పిక్చర్ వంటి భారీ సంస్థలు డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాయి.



## సౌత్ ఇండస్ట్రీలో సెలెక్టివ్‌గా అడుగులు వేస్తున్న విద్యాబాలన్

బాలీవుడ్ స్టార్ విద్యాబాలన్ సౌత్‌లో ఎక్కువ సినిమాలు చేయలేదు. కానీ చేసిన కొద్దిపాటి సినిమాల్లో స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. తెలుగులో ఆమె కనిపించిన తొలి కీలక పాత్ర ఎన్టీఆర్ కథానాయకుడు ఎన్టీఆర్ మహానాయకుడు సినిమాల్లోనే. దర్శకుడు క్రిష్ తెరకెక్కించిన బయోపిక్‌లో ఎన్టీఆర్ భార్య బసవతారకం పాత్రలో విద్యా బాలన్ నటనకు మంచి ప్రశంసలే దక్కాయి. ఆ తర్వాత తమిళంలో బాలీవుడ్ హిట్ పింక్ రీమేక్‌గా తెరకెక్కిన నెరకొండ పారవైలో అజిత్ కి భార్య పాత్రలో విద్యా బాలన్ కనిపించింది. స్క్రీన్ టైమ్ తక్కువైనా పాత్ర వెయిట్, ఎమోషనల్ స్ట్రెంగ్త్ మాత్రం చాలా స్ట్రాంగ్. హీరోకి సమానంగా కథను ముందుకు నడిపించే క్యారెక్టర్‌తో ఆమె మరోసారి తన క్లాస్ యాక్టింగ్ చూపించింది. ఇప్పటివరకు సౌత్‌లో తక్కువ సినిమాలే చేసినా.. ప్రతి సినిమాలో పాత్ర బలంగా ఉండేలా చూసుకోవడమే విద్యా బాలన్ స్ట్రాటజీగా కనిపిస్తోంది. ఇక ఇప్పుడు మరో సౌత్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సుపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో జైలర్ కు సీక్వెల్‌గా జైలర్ 2 రెడీ అవుతోంది. లేటెస్ట్ గా బాలీవుడ్ స్టార్ విద్యాబాలన్ జైలర్ 2లో కీలక పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్క్రిప్ట్ నచ్చడంతోనే ఆమె ఈ ప్రాజెక్ట్ ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. కథలో మేజర్ టర్నింగ్ పాయింట్ తీసుకొచ్చే స్ట్రాంగ్, లేయర్డ్ క్యారెక్టర్‌లో విద్యాబాలన్ కనిపించనుందట. ఆమె ప్రజెన్స్ మరింత ఇంటెన్సిటీని యాడ్ చేస్తుంది. 2026 ఆగస్టు 14న గ్రాండ్ రిలీజ్ ప్లాన్ చేస్తుండటంతో జైలర్ 2పై అంచనాలు మరింత పెరిగాయి. ఎందుకంటే గతంలో జైలర్ కూడా ఆగస్టులోనే రిలీజ్ అయ్యింది. ఈ సినిమాని సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా, రజినీకాంత్ మళ్లీ తన ఐకానిక్ పాత్ర టైగర్ ముత్తువేల్ పాండియన్గా నటించనున్నాడు. పాన్-ఇండియా అప్పీల్ కోసం మోహన్ లాల్, శివరాజ్ కుమార్, మిథున్ చక్రవర్తి లాంటి స్టార్లు క్యామియో రోల్స్‌లో కనిపించనున్నారు.



## 'ఐయామ్ గేమ్' మూవీలో దుల్కర్ కు జోడీగా యంగ్ బ్యూటీ

మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ 'సీతారామం' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులను మంత్ర ముగ్దులను చేశాడు. ఓ వైపు నిర్మాతగా, హీరోగా వరుస ప్రాజెక్ట్స్ చేస్తూ బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్నారు. ఇటీవల ఆయన నిర్మాణంలో వచ్చిన 'లోకా:చాప్టర్1' బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించింది. ఊహించని విధంగా విజయం సాధించింది. ఆ తర్వాత చేసిన 'కాంత' మాత్రం పెద్దగా మెప్పించలేకపోయింది. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ ఫోకస్ మొత్తం 'ఐయామ్ గేమ్' మూవీపై పెట్టారు. నహాస్ హిదాయత్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. యాక్షన్ అండ్ క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్‌గా రాబోతుండగా.. ఇందులో కబీర్ దుహాన్,మిస్కిన్, సంయుక్త విశ్వనాథన్, ఆంటోనీ వర్గీస్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ పాన్ ఇండియా చిత్రం నుంచి ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్‌లో దుల్కర్ స్టైలిష్‌గా కనిపించి అందరిలో హైప్ పెంచేశారు.

అయితే గత కొద్ది కాలంగా ఈ మూవీలో దుల్కర్ సరసన మలయాళ బ్యూటీ కయాదు లోహర్ నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈక్రమంలో.. తాజాగా, ఈ విషయాన్ని నిజం చేస్తూ మేకర్స్ అధికారిక ప్రకటన చేశారు. 'ఐయామ్ గేమ్' మూవీలో కయాదు లోహర్ భాగం అయినట్లు వెల్లడించారు. గార్జియస్ బ్యూటీ జాయిన్ కావడం థ్రిల్లింగ్‌గా ఉందంటూ.. ఫైరింగ్ పోస్టర్‌ను షేర్ చేశారు. కాగా.. ఇటీవల 'డ్రాగన్' సూపర్ హిట్ అందుకున్న కయాదులోహర్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతోంది. ప్రజెంట్ తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్టార్ హీరోల సరసన చాన్స్ దక్కించుకుంటూ ఫుల్ ఫామ్‌లో ఉంది. తెలుగులో విశ్వక్‌సేన్‌కు జోడీగా 'ఫంకీ'లో నటిస్తోంది. అలాగే నేచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్'లోనూ నటించనున్నట్లు సమాచారం.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.